Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 250 30 బుధవారం, అక్టోబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00

# ఫ్యూచర్ సిటీకి వేగంగా కసరత్తు

పలు రకాలుగా యంగ్ ఇండియా నమూనాలు

సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు




**హైదరాబాద్,అక్టోబర్29(తెలంగాణ సమాజం):**

ఫ్యూటర్ సిటీ పనులకు వేగంగా అడుగులు పడుతున్నాయి. భూసేకరణ,రహదారుల నిర్మణానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. అలాగే అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన హంగులతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని నిర్మాణానికి మెగా సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం కూడా జరిగింది. ఈ క్రమంలో ఇక పనులు కూడా వేగం పుంజుకోనున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దీనిని రూపొందించారు. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. మెగా కంపెనీ రావడంతో నిర్మాణాలకు సంబంధించి పలు నమూనాలను సర్కారు తయారు చేయించింది. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో యూనివర్సిటీ క్యాంపస్‌ను దేశంలో అందరి దృష్టిని ఆకర్షించేలా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా ఆర్కిటెక్ట్ ఇంజినీర్లకు, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన మేఘా కంపెనీ ప్రతినిధులకు సూచించారు. నవంబరు 6వ తేదీన పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎనిమిది నుంచి పది నెలల్లోగా ఈ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణానికి మేఘా కంపెనీ ఇటీవలే రూ.200 కోట్ల విరాళం అందించింది. అదానీ కంపెనీ సైతం రూ.100 కోట్ల విరాళం అందజేసింది. వీటితోపాటు వివిధ కార్పొరేట్ కంపెనీల భాగస్వామ్యం, విరాళాల ద్వారా సమీకరించిన నిధులతో కార్పస్ ఫండ్‌ను ప్రభుత్వం జమ చేస్తోంది. వీటితో యూనివర్సిటీ నిర్వహణకు భవిష్యత్తులో ఆర్థికపరమైన ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట సమీపంలో దాదాపు 57 ఎకరాల విస్తీర్ణంలోని యూనివర్సిటీ స్థలంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌తోపాటు.. అకడమిక్ బ్లాక్, వర్క్ షాప్‌లు, బాలికలు, బాలురకు వేర్వేరుగా వసతి గృహాలు, డైనింగ్ హాల్, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. వీటితోపాటు ఆడిటోరియం, లైబ్రరీ, సువిశాల మైదానం, పార్కింగ్ ఏరియా ఉండేలా ఈ డిజైన్లు రూపొందించారు. సువిశాల ప్రాంగణంలో ఎక్కువ ఖాళీ స్థలం, పచ్చదనం ఉండేలా నమూనాలు తయారు చేయించారు. ఆరు వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, వసతి సదుపాయాలు ఉండేలా క్యాంపస్‌లో నిర్మాణాలను చేపట్టనుంది. అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లను అమర్చనున్నారు.వీటితోపాటు విద్యుత్తు వినియోగం తగ్గించేలా.. ఏసీల వాడకం లేకుండా కొన్ని భవనాల్లో గాలి, వెలుతురు ఉండేలా అధునాతన డిజైన్లు రూపొందించారు. స్కిల్స్ యూనివర్సిటీకి శంషాబాద్ విమానాశ్రయంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సులభంగా చేరుకునేందుకు వీలుగా కొత్త రహదారి నిర్మించాలని టీజీఐఐసీ, హెచ్‌ఎండీఏ, రహదారులు భవనాల శాఖల అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

## బూతుపురాణంలో కెసిర్ కుటుంబ దిట్ట

తండ్రి బాటలోనే నడుస్తున్న కెటిఆర్

దీపావళికి పూజలు చేయాలి...దావత్‌లు చేస్తారా

మూసీ పునరుద్దరణకు వ్యతిరేకం కాదు

మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్




**విశాఖపట్నం,అక్టోబర్ 29 (తెలంగాణ సమాజం):**

కేసీఆర్ కుటుంబంలో అంతా బూతులే మాట్లాడుతారని, కెసిఆర్ బాటలో ఇప్పుడు కెటిఆ÷- నడుస్తున్నాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.వారిది బూతుపురాణం కుటుంబమని.. ఉదయం లేస్తే చాలు ఆ పార్టీ నేతలు అందరూ బూతులే మాట్లాడుతారని బండి సంజయ్ అన్నారు. వాళ్లు చేస్తే సంసారం మిగిలిన వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్టు మాట్లాడతారని మండిపడ్డారు. కేసీఆర్ తిట్టినట్లు బూతులు ఎవరు తిట్టలేదని.. తండ్రి లాగే కొడుకు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బూతులు తిట్టేవాడు నోటీసిస్తే దానికి విలువ ఉంటుందా. నేనెప్పుడూ తిట్టలేదు.. కేవలం విమర్శ మాత్రమే చేశాను.

## తలచుకుంటే అద్భుతాలు

రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి




## డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు పత్తి

తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం

మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి వెల్లడి

**ఖమ్మం,అక్టోబర్ 29(తెలంగాణ సమాజం):**

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు.




## కొనసాగుతున్న లోకేశ్ అమెరికా పర్యటన

పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖులతో భేటీ

శంతను నారాయణన్‌తోనూ లోకేశ్ భేటీ

ఆపిల్ సంస్థ కార్యాలయం సందర్శన

**అమరావతి,అక్టోబర్ 29(తెలంగాణ సమాజం):**

పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాల పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పలువురు ప్రముఖులను కలిసి చర్చిస్తున్నారు.




## రూ.182.48 కోట్లు విడుదల


**హైదరాబాద్,అక్టోబర్29 (తెలంగాణ సమాజం):**

తెలంగాణ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి శుభవార్త తెలిపింది. పోలీస్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లను మంజూరు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టిల ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఎంతోకాలంగా పోలీస్ సిబ్బంది ఎదురుచూస్తున్న సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయడంపై పోలీస్ అధికారుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మిగిలిన బకాయిలను దశలవారీగా త్వరితగతిన మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఇంతకాలం పోలీసు సిబ్బందికి సరెండర్ డబ్బులు సకాలంలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారాలు, సెలవులు, పండగలు... ఇతర ముఖ్యదినాల్లో సైతం పోలీసులు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. గతేడాది జూలై, నవంబర్, ఈ ఏడాది జనవరికి సంబంధించిన డబ్బులు చాలా మంది పోలీసు సిబ్బందికి అందలేదు. నెలలో 30 రోజులూ డ్యూటీలో ఉండాల్సిందే. అందుకే వీరికి ప్రభుత్వం ప్రోత్సాహకంగా సరెండర్ లీవ్స్ పేరుతో ప్రోత్సాహకం అందిస్తోంది. దీనికి తోడు ఆరు నెలలుగా టీఏ, నాలుగేళ్లుగా డీఏలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సరెండర్స్‌పై ఆశలు చిగురిస్తున్నాయి. తాజాగా ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పోలీసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వారం రోజుల్లో కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి

లీగల్ నోటీసులకు సమాధానం

ఇచ్చిన బండి సంజయ్




## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పొన్నం

- కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా చూడాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట,అక్టోబర్29(తెలంగాణ సమాజం):**

సన్న వడ్లకు ఈ సీజన్ నుంచే రూ. 500 బోనస్ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు తూకం పేరిట రైతులను మోసం చేసే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నవంబర్, డిసెంబర్ లోపు రూ. 2లక్షల లోపు రైతుల అందరికి రుణమాఫీ జరుగుతుందన్నారు మంత్రి పొన్నం. రూ 2 లక్షల పైన ఉన్న రైతుల కోసం కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా రైతుల ఇబ్బంది లేకుండా పత్తి, ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు పొన్నం. ÷మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. రైతుల కోసం సాంకేతిక పరమైన పని ముట్లు అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు పొన్నం.



## 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

పథాకాన్ని ప్రారంభించిన

ప్రధాని మోడీ ఢిల్లీ,

బెంగాల్లో అమలు

చేయకపోవడంపై విచారం



తెలంగాణ సమాజం

# సంపాదకీయం

## లోక్‌పాల్ ఏర్పాటు...

## దర్యాప్తు సంస్థలకు స్వయంప్రతి

దర్యాప్తు సంస్థలంటే ప్రతి ఒక్కరికి భయం ఉండాలి. కానీ ఇప్పుడా భయం లేకుండా పోయింది. ఎందుకంటే రాజకీయ అవినీతికి సంబంధించి ఒక్క కేసులో కూడా దోషులకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. దర్యాప్తు సంస్థల నిజాయితీ కూడా లోపించింది. ఏ కేసును కూడా పక్కాగా విచరణ చేసి ధృవీకరించలేకపోతున్నారు. దెబ్బతిన్న దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పునరుద్ధరించాలి. అలాగే ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని నిల బెట్టాలి. అంతకన్నా ముఖ్యంగా ప్రజాతంత్ర, రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ఇంతకాలం జరిగిన ప్రయత్నాలను ఇకముందు సాగకుండా చూడాలి. రాజ్యాంగ సంస్థలను, జవాబుదారీతనాన్ని, పారదర్శక తను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోగలం అన్న నమ్మకాన్ని కల్పించాలి. గతంలో అధికారుల అవినీతి వ్యవహారం కూడా సిబిఐ పరువునే కాకుండా మోడీ ప్రభుత్వ ప్రతిష్టను కూడా మంటకలిపాయి. అందువల్ల ఇలాంటి వ్యవహారాలు ఇక ముందు సాగకుండా మొత్తం వ్యవహారాలను సమీక్షించి దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిబద్దత కలిగిన, నిఖార్సయిన అధికారులను నియమించాలి. ఆయా సంస్థలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకుండా జాగ్రత్త పడాలి. లోక్‌పాల్ సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేపట్టడం ద్వారా కేంద్రం తన నిజాయితీని నిరూపించుకోవాలి. రాజకీయ అవినీతి నిర్మూలనకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం. దీనికి కసరత్తు చేయాలి. ఎవరు అవినీతికి పాల్పడినా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకుని రావాలి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల సిఎంలు, పలు రాజకీయ పార్టీల నేతలపై జరుగుతున్న దాడులపై ఆరోపణలుఉన్నాయి. బెదిరింపులకు పాల్పడుతున్నారని టిఆర్‌ఎస్, తృణమూల్, ఆప్ కాంగ్రెస్ తదితర పార్టీలో నిత్యం ఆరోపిస్తున్నాయి. అంతేగాకుండా మీ సిబిఐకి బెదరమన్న అల్టిమేటం ఇస్తున్నాయి. ఇలా దర్యాప్తు సంస్థల ప్రతిష్ట దెబ్బతినకుండా, పటిష్టంగా స్వతంత్రగా పనిచేసేలా చేయడం ప్రభుత్వ విధి. అందుకు తగువిధంగా ప్రయత్నాలు చేయాలి.గత దశాబ్ద కాలంలో అంటే మోడీ హయాంలో నమోదైన ఇడి, సిబిఐ కేసుల్లన్నీ నీరుగారి పోతున్నాయి.ఈ కారణంగా చట్టానికి వ్యతిరేకంగా ఏ పని చేసినా శిక్ష తప్పదన్న భయం లేకూండా పోతోంది. అయితే ఇటీవల కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార పార్టీ తన స్వార్థం కోసం వినియోగించుకుటోందన్న భావన ఉంది. బిజెపి దీనిని తనకు అనుకూలంగా మలచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. విపక్ష పార్టీలు పని గట్టుకుని దీనిపై ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. దీనికి తగ్గట్లుగా దర్యాప్తు సంస్థల పనితీరు కూడా ఉంది.నిజానికి దర్యాప్తు సంస్థలను స్వతంత్రంగా పనిచేసుకోనివ్వాలి. రాజకీయాలకు అతీతంగా నడుచుకునేలా చేయాలి. అలా చేస్తేనే రాజకీయ పార్టీలకు కూడా భయం ఉంటుంది. అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థల్లో అవినీతి ,అక్రమాలకు తావు లేకుండా స్వతంత్రంగా పసనిచేసుకునేలా చేయాలి. సుప్రీంకోర్టు తరహాలో స్వతంత్రంగా దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిజాయితీ లేని అధికారుల కారణంగా సిబిఐ లాంటి సంస్థపైనా విమర్శలు వస్తున్నాయి. నిజానికి కేంద్రం ఆధీనంలోని ఇడి,సిబిఐ, విజిలెన్స్, ఐబి, రా వంటి దర్యాప్తు సంస్థలను పటిష్టంగా ఉంచాలి. వాటిని రాజకీయాలకు అతీతంగా పటిష్టం చేయాలి. వాటంతట అవి సమర్థంగా పని చేసేలా అందులో రాటుదేలిన సమర్థులైన అధికారులను చేర్చాలి. కానీ అలా జరగడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఈ సంస్థలను దిగజార్చారు. వాటిని రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగిం చుకున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయలం వల్ల దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్న జ్ఞానం అధికారులకు లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. దర్యాప్తు సంస్థలు అవినీతి కేంద్రాలుగా మారితే విదేశీయుల దృష్టిలో మనం ఎంతగా పలుచన అవుతామో గమనించడం లేదు. నీతి, నిజాయితీ, నిష్పాక్షికత, విశ్వసనీయతకు మారు పేరుగా నిలవాల్సిన అత్యున్నత కేంద్ర నేర దర్యాప్తు సంస్థ రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోనే అత్యున్నతమైన ఈ దర్యాప్తు సంస్థలో గతంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు సిబిఐ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసాయి. వృత్తి నైపుణ్యం, సామర్థ్యం ప్రాతిపదిక కాకుండా తనకు నచ్చిన వారిని, కళంకితులను ఉన్నత స్థానాల్లోకి చొప్పించి ఈ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ హయాంలో మొదలైన ప్రయత్నాలు మోడీ హయాంలో కూడా కొనసాగుతున్నాయి. చాలా కాలంగా ఇలాంటి నియామకాల కారణంగా సంస్థ ప్రతిష్ట బజారున పడింది. రాజ్యాంగం పైన, రాజ్యాంగ విలువల పైన, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలపైన వీసమెత్తు కూడా గౌరవం లేని నేతలు ప్రధానులు కావడంతోనే సిబిఐ తాబేదారు సంస్థగా మారింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దీనిని సంస్కరించడం ద్వారా సిబిఐని ఇతర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. ఈ సంస్థలు ఎలాంటి కేసునైనా సమర్థంగా దర్యాప్తు చేయగలగాలి. ఎపిలో కడపకు చెందిన మాజీ ఎంపి వివేకా నందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తులో పురోగతి కనిపించడం లేదు. ఈ కేసులో దర్యాప్తు నత్తనడకన జరగడం, హత్యకు గల కారణాలు గుర్తించకపోవడంతో సంస్థ పనితీరుపై అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు అధికారుల తీరు కారణంగా కూడా సంస్థ ప్రతిష్ట మసకబారగలదు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాం నుంచే పాలకపార్టీ ప్రత్యర్థులను వేధించడానికి సిబిఐని ఒక పావుగా కేంద్రం వాడుకుంటూ వచ్చింది. అధికారంలో ఉన్న పెద్దల కనుసన్నల్లో దర్యాప్తులు సాగుతున్నాయి. రాజకీయ వ్యతిరేకులను లోపలేయడం కోసం మాత్రమే సిబిఐ పనిచేస్తుందా అన్న రీతిలో కేసుల తీరు ఉంటోంది. ఇలా చేయడం అలవాటు చేసుకున్న సిబిఐకి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత విమర్శలను మూటగట్టుకుంది. విపక్షాలను వేధించడానకే సిబిఐ పనిచేస్తోందన్న విమర్శలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఎందుకంటే కాంగ్రెస్ కంటే భిన్నంగా మోడీ ఉంటారను కున్నా.. ఉండలేక పోతున్నారు.

# ఫ్యూచర్ సిటీకి వేగంగా కసరత్తు

మొదటి పేజీ తరువాయి

ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్‌ఆర్) ఎగ్జిట్ 13 రావిర్యాల నుంచి కొంగరకలాన్ మీదుగా మీర్‌ఖాన్‌పేట్.. అక్కడి నుంచి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి వద్ద రీజనల్ రింగ్‌రోడ్‌ని అనుసంధానం చేస్తూ 40 కిలోమీటర్ల రహదారిని అందుబాటులోకి తీసుకుని రానున్నారు. ఈ రహదారిని ఓఆర్‌ఆర్‌లా 200 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నారు. రావిర్యాల నుంచి ఆకుతోటపల్లి వరకూ ఉన్న మార్గంలో కొన్ని గ్రామాల నుంచి ఈ రహదారి వెళ్లనుండగా.. భూసేకరణపై రెవెన్యూ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తంగా ఫ్యూటచర్ సిటీలో ఈ వర్సిటీ కీలకం కానుంది.

# బూతుపురాణంలో కెసిర్ కుటుంబ దిట్ట

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ పంపిన నోటీసుకు నేను సమాధానం కూడా ఇచ్చాను.. అంతేకాదు నోటీసుకు నోటీసు కూడా ఇచ్చానని తెలిపారు. అలాగే జన్వాడ ఫామ్ హౌస్ ఘటనకు సంబంధించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా కేంద్రమంత్రి విమర్శలు గుప్పించారు. ఫామ్ హౌస్‌లో దావతులు పెట్టడానికి సిగ్గుండాలని అన్నారు. దసరాకి దావతులు చేసుకుంటారు... దీపావళికి ఎవరైనా దావతులు చేసుకుంటారా. దీపావళికి దావతులు కాదు.. లక్ష్మీ పూజలు చేసుకోవాలని అంటూ హితవుపలికారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. పోలీసులు దాడి చేసినప్పుడు రాజ్ పాకాల పోలీసులు పక్కనే ఉన్నారని.. తర్వాత మాయమైపోయాడన్నారు. ఫామ్ హౌస్‌లో కేసీఆర్ కొడుకు కుటుంబ సభ్యులను తప్పించింది ఎవరని ప్రశ్నించారు. చివరికి కొండను తవ్వి ఎలుకను కూడా రేవంత్ సర్కార్ పట్టలేకపోయిందంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆర్ కే హెచ్ సర్కార్ నడుస్తోందని అంటే...రేవంత్, కేటీఆర్, హరీష్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్‌లో బావా బామ్మర్దుల పంచాయతీ నడుస్తోందన్నారు. కేసీఆర్ కొడుకుకి ట్విట్టర్ టిల్లు అని పేరు పెట్టినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు రెండూ ఒకటే అని అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ కొడుకు ఇద్దరూ ఒకటే అని.. తనకు భయపడి కేసీఆర్ కొడుకు నోటీసు ఇచ్చారన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా అయితే కేసీఆర్ మాట్లాడరని.. జైలుకు వెళ్లినా స్పందించరన్నారు. కానీ కేసీఆర్ కొడుకు బావమరిదికి ఏమైనా అయితే మాత్రం.. డీజీపీతో మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్‌ను, బీఆర్‌ఎస్‌ను ధీటుగా ఎదుర్కొనే పార్టీ కేవలం బీజేపీ మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే మెడలు వంచుతామన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని.. మూసీ పేరుతో పేదలు ఉసురు పోసుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీని వెంటాడుతాం.. వేటాడుతామన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న బండి సంజయ్ బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజును పరామర్శించారు. ఇటీవల విష్ణుకుమార్ రాజు మోకాలి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం ఆయన నివాసానికి చేరుకున్న బండి సంజయ్ ఆరోగ్య పరిస్థితిపై ఎలా ఉంది అని విష్ణు కుమార్ రాజును అడిగి తెలుసుకున్నారు.

# డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్‌లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళ్లు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రితెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పాం.. ఇవ్వబోతున్నాం. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకెళ్లాలి. సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పొంగులేటి అన్నారు.

# కొనసాగుతున్న లోకేశ్ అమెరికా పర్యటన

మొదటి పేజీ తరువాయి

ఎపి పెట్టుబడులకు అనుకూలమని చెబుతున్నారు. తాజాగా రెండ్ మండ్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో పాటు శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ అయిన లోకేష్... ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోందనీ, ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పెట్టుబడులకు అన్నివిధాల అనుకూలమైన ప్రాంతమని చెప్పారు. ముందుగా సత్య నాదెళ్లతో జరిగిన సమావేశంలో క్లౌడ్-ఆధారిత ప్లాట్‌ఫామ్‌లను అమలు చేయడం, డేటా అనలిటిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం, సైబర్ సెక్యూరిటీని మెరుగుపరచడం, స్మార్ట్ సిటీ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అనుసరించే డిజిటల్ గవర్నెన్స్ విధానాలకు మైక్రో సాఫ్ట్ సహకారాన్ని అందించాలని లోకేష్ కోరారు. ఏఐ ప్రాజెక్టులకు అనువుగా ఉన్న అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తయారు చేయాలని భావిస్తున్నామని, ఇందులో భాగంగా అమరావతి లో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని లోకేష్ వివరించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, డైనమిక్ టెక్ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, వ్యూహాత్మక భాగస్వామ్యం, ఆవిష్కరణల కోసం ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాల్సింది గా కోరారు. ఏపీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఒకసారి మా రాష్ట్రానికి వచ్చి పరిశీలించమని కోరిన లోకేష్ ఏపిలో పెట్టుబడులకు గల అవకాశాలను పరిశోధించాలని, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి ప్రణాళికల్లో అధునాతన సాంకేతికను ఏకీకృతం చేయడానికి భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ మైక్రోసాఫ్ట్ సీఈఓను కోరారు. లోకేష్‌తో భేటీ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్‌గా ఉందని చెప్పారు. అనంతరం శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ కంపెనీ సీఈవో శంతను నారాయణ్‌తో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శంతను నారాయణన్ మాట్లాడుతూ అడోబ్ కంపెనీ ప్రస్తుతం డిజిటల్ మీడియా, క్లౌడ్-ఆధారిత సేవల్లో అగ్రగామిగా ఉంది. ఫోటోషాప్, అక్రోబాట్, ఇల్లస్ట్రేటర్ వంటి సాధనాలను మరింత అందుబాటులోకి తెచ్చామని, సృజనాత్మకత, డాక్యుమెంట్ ఉత్పాదకత, ఏఐ-పవర్డ్ ఇన్నోవేషన్స్ రంగంలో ఎప్పటికప్పుడు అప్ డేటెడ్ వెర్షన్స్ ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అలాగే శాన్‌ఫ్రాన్సిస్కోలోని యాపిల్ సంస్థ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా బాలసుబ్రహ్మణ్యాన్ని కలిశారు. యాపిల్ యాక్టివిటీస్ విస్తరించడానికి ఏపీ అనుకూలమైన ప్రాంతంగా చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో కోరిన చోట స్థలం ఇస్తామని తెలిపారు. తయారీ యూనిట్ స్టార్ట్ చేయాలని ఆహ్వానించారు. కావాల్సిన ప్రాంతంలో భూమితోపాటు కావాల్సిన సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. అత్యంత నైపుణ్యం ఉన్న మానవ వనరులు ఉన్నాయని వాళ్లకు వివరించారు. ఏపీతో కలిసి పని చేసేందుకు ప్రియా సుబ్రహ్మణ్యం సానుకూలంగా స్పందించారని చెబుతున్నారు3

# తలచుకుంటే అద్భుతాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,అక్టోబర్29(తెలంగాణ సమాజం): యువతతో ఎన్నో అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళు_న్నామని, మరో 25 ఏళ్ల పాటు మనకు అమృత కాలమని తెలియజేశారు. వివిధ దేశాలలో యువత జనాభా తగ్గుతోందని, మన వద్ద పుష్కలంగా ఉన్నారని కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఎంపికైన 155 మందికి నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతిభద్రతలు సరిగా లేకుంటే దేశంలోకి పెట్టుబడులు రావని, తీవ్రవాదులను కఠినంగా శిక్షిస్తున్నామన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, వ్యవసాయ విధానంలో పెను మార్పులు తీసుకొచ్చామన్నారు.

# వారం రోజుల్లో కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,అక్టోబర్29 (తెలంగాణ సమాజం): కేటీఆర్ లీగల్ నోటీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. నోటీసుల్లో కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కేటీఆర్ పేరును తాను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు.కేటీఆర్ తన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.వ్యక్తిగతంగా ఎవరిపైన విమర్శలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు.. రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శలు చేసుకోవడం సహజమన్నారు. ఏడు రోజుల్లో కేటీఆర్ తన ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే.. తాను చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. కేటీఆర్ నోటీసులకు బదులిచ్చా..తిరిగి తాను కూడా నోటీసులిస్తానని బండి సంజయ్ చెప్పారు. బూతులు తిట్టే వాళ్లు నోటీసులివ్వడమేంటని బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది మందు దందాలో దొరికితే బీఆర్‌ఎస్ నేతలు ధర్నా చేయడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ను ఎవరూ పట్టించుకోరన్నారు. బీజేపీ మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు ..కానీ పేదల జోలికి వస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు వెంటాడుతామని చెప్పారు. బీఆర్‌ఎస్ ను నామ రూపాల్లేకుండా చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు.

# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ,అక్టోబర్29(తెలంగాణ సమాజం): దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ది పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు. వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.

తెలంగాణ సమాజం

# నవంబర్ 06 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఒక్కరోజు రిలే దీక్షలు విజయవంతం చేద్దాం

**నెక్కొండ అక్టోబర్ 30 తెలంగాణ సమాజం**

నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) నెక్కొండ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎటువంటి ఆదివారం గాని పండుగ సెలవులు గాని లేకుండా పనులు చేయడం జరుగుతుంది మల్టీ పర్పస్ వర్కర్ విధానం వచ్చిన తర్వాత సిబ్బందిని ఇబ్బందుల పాలు చేస్తూ తీవ్ర ఒత్తిడి చేసి పనులు చేయించుకుంటున్నారు రాష్ట్రంలో పంచాయతీ ఉద్యోగులకు పి ఆర్ సి ..కనీస వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ తదిత సౌకర్యాలు నోచుకోని పరిస్థితి ఉందని గత 40 సంవత్సరాలుగా పాలకులు మారుతున్నారే తప్ప పంచాయతీ కార్మికుల బతుకులలో మార్పు రావడంలేదని పర్మినెంట్ చేయాలని ఆలోచన ఏ ప్రభుత్వాలకు లేదని కేవలం వీళ్లంతా దళితులు అనే అక్కసతో వివక్షత చూపుతూ ఈ రకంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్రంలో మా ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు అమలు చేస్తానని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని హామీ ఇచ్చి నేటికి పది నెలలుకా వస్తున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అనేకమార్లు ధర్నాలు దీక్షలు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రాష్ట్రవ్యాప్తంగా మూడు నుండి ఆరు నెలల వరకు కొన్ని ప్రాంతాల్లో తొమ్మిది నుండి పది నెలల వరకు కూడాపెండింగ్ వేతనాలు ఉన్నాయని ఆ వేతనాలు దసరా పండుగ సందర్భంగా గానీ దీపావళి పండుగకు గాని వేతనాలు వచ్చే పరిస్థితి లేదని పండగల పూట పస్తులు ఉంటున్నామని ఇటువంటి దయనీయమైన పరిస్థితి ఎప్పుడు రాలేదని అందుకే రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఉద్యోగ కార్మికులు 51 జీవో సవరణ చేయాలని .మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని. వేతనాలు పెంచుతూ జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్ బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించాలని. 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ నవంబర్ 06 వ తేదీనజిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఒక్కరోజు రిలే దీక్షలు చేస్తున్నామని నవంబర్ 12 వ తేదీన పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క గారి క్యాంపు కార్యాలయం ములుగులో ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 20 తర్వాత ఏ క్షణంనైనా సమ్మెకు పోవటానికి సిద్ధమవుతున్నామని రాష్ట్రంలోని పంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పై కార్యక్రమాల్లో భాగంగా పోరాటాలను ఉధృతం చేయడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి ఉపాధ్యక్షులు ఈదునూరు సాయిలు జంపాల కిరణ్ మేరుగు మదార్. గుజ్జునూరి రాజు బస్కే శ్రీను కనకం కృష్ణ సింగారపు యాకయ్య జిల్లా యాకయ్య బోల్ల మస్తాన్ సింగారపు కరుణాకర్ సింగార పుస్వామి మాదారపు రాజు బూరగాని ఆదిరెడ్డి సింగం ఉపేంద్ర జంజాల సబిత పులియాల రమ జన్ను సూరమ ఈదునూరి నాగమ్మ చెరుకు కల జన్న బుజ్జమ్మ కురెల్లి బుజ్జమ్మ ఏదునూరి స్వరూప కందికేయాకలక్ష్మి కనక వెలిశా ఎలీషావల్లందాస్ నాగేష్ సైజు పున్నం మోత వెంకన్న అలవాల రాజకుమార్ బిర్రు లక్ష్మణ్ ఇదినూరు వెంకటేష్ బానోతు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు



# పాలమూరు యూనివర్సిటిలా మరియు ఇంజనీరింగ్ కళాశాలల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే!!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 30**

మహబూబ్ నగర్ లోని పాలమూరు విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న లా మరియు ఇంజనీరింగ్ కళాశాలలకు, పాలమూరు విశ్వవిద్యాలయం ఆవరణలో స్థల పరిశీలన చేశారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అనంతరం పాలమూరు విశ్వవిద్యాలయం లో నిర్మాణం లో ఉన్న రీసెర్చ్ బిల్డింగ్ ను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి , మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ తదితరులు ఉన్నారు.



# జిల్లా క్రీడా మైదానం.....

## క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 30**

క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా క్రీడా మైదానం లో జరుగుతున్న 43 వ తెలంగాణ జూనియర్ ఇంటర్ డిస్టిక్ కోకో ఛాంపియన్ షిప్ పోటీలకు రెండవ రోజు ఆయన పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, మహబూబ్ నగర్ జిల్లాకు పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్, జిల్లా కోకో అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, కౌన్సిలర్లు యాదగిరి గౌడ్, ఖాజా పాషా, మోతిలాల్, చిన్న, కోకో అసోసియేషన్ సభ్యులు విలియం, కృష్ణైణముర్తి, కురుమూర్తి గౌడ్ , యు. శ్రీనివాసులు, ఆర్.బాలరాజయ్య, మధు కుమార్, డివైఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్ల నుపంపిణీ





## చేసిన మంత్రి పొంగిలేటి విద్య,వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

## రాష్ట్రరెవెన్యూ,హౌజింగ్,సమాచారపౌరసంబంధాలశాఖలమంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## పిల్లలుతల్లిదండ్రులఆశలనునెరవేర్చాలి.మంత్రి తిరుమలాయపాలెం


**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 29**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి.రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్న వైద్యంలో మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి కి చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి బాలికలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్ర మాట్లాడుతూ, కష్టపడితే ఫలితం ఉంటుందని, కష్టం ద్వారా వచ్చిన ఫలితమే నిలబడుతుందని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు, బాధలు పడి, పిల్లల భవిష్యత్ గురించి ఆలోచిస్తారని, పిల్లలు, తమ తల్లిదండ్రులు వారేదైతే కావాలని కోరుతారో, వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలని, ప్రభుత్వం 637 కోట్లు ఖర్చు చేసి, పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు తెలిపారు. ప్రయివేటు లో చదివితే మంచి డాక్టర్లు, ఇంజనీర్లు అవుతారని అనుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తెలిపారు. విద్య లేనిది మనుగడ లేదని భావించిన ప్రభుత్వం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని, 10 వేల మందిని ఉపాధ్యాయులుగా నియామకం చేసిందన్నారు.ప్రతి విద్యార్థితో ప్రతిభ దాగి ఉంటుందని, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయుటకు స్కిల్ యూనివర్సిటీ ల ఏర్పాటు చేస్తుందన్నారు. ఫోర్త్ సిటీలో ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం చేసుకున్నట్లు, ఇందుకై బ్రహ్మాండమైన భవన నిర్మాణం చేసుకొనున్నట్లు తెలిపారు. మహేంద్రా ని చైర్మన్ గా నియమించుకొని, మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్ లలో బ్రాంచులు ఏర్పాటు చేసుకుంటున్నట్లు, రాబోయే రోజుల్లో పాలేరు లో బ్రాంచి ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, మీరే పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితికి రావాలన్నారు. నియోజకవర్గం లోని 4 మండలాల్లో హైస్కూలు కు 2 లక్షల చొప్పున 8 లక్షలు సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు మంత్రి మంజూరు చేశారు. కొద్ది రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామని మంత్రి అన్నారు. నియోజకవర్గంలో 8, 9, 10, ఇంటర్ చదివే బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను అందజేస్తున్నట్లు ఆయన అన్నారు ఇది ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ అని, ఈ సంవత్సరం 4వ తరగతి చదివే బాలిక 8వ తరగతికి రాగానే సైకిల్ అందజేస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తులో బాలురకు ఏం చేయాలో ఆలోచించనున్నట్లు మంత్రి తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెంచే బాధ్యత టీచింగ్, నాన్ టీచింగ్ అధికారులు, సిబ్బందిదని, ప్రతి హైస్కూల్ లో 200 మందికి మించి విద్యార్థుల నమోదు తప్పనిసరి ఉండాలని, ఆ దిశగా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు.మంచి ఫ్యాకల్టీ, మెరుగైన బోధనతో సేవలందించి, విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయకుమారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 8న బిసి కమిషన్ జిల్లా కు రానున్న సందర్భంగా బిసి నాయకులు సన్నాహాక సమావేశం !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 30**

నవంబర్ 8న బీసీ కమిషన్ జిల్లాకు రానున్న సందర్భంగా బిసి నాయకుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రముఖ నేత సంజీవ్ ముదిరాజ్ గారి నివాసంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ , న్యాయవాది బెక్కం జనార్దన్, జేపీఎన్సీఈ కళాశాలల అధినేత కె ఎస్ రవికుమార్, బీసీ నాయకులు లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ సాగర్, పాండురంగం, ప్రభాకర్ లు పాల్గొన్నారు. బీసీ కమిషన్ ముందు బీసీ కులాల న్యాయమైన హక్కులు దక్కించుకునేందుకు అనుసరించాల్సిన విధానాలు, రిప్రజెంటేషన్లు సమర్పించడం, కమిషన్ ముందు జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన రిజర్వేషన్ల కోసం వినిపించాల్సిన వాదనలను పద్ధతి ప్రకారం ఏ విధంగా కమిషన్ ముందు ఉంచాలనే విధానాలపై చర్చించడం జరిగింది. బీసీ కమిషన్ జిల్లాకు రాకముందే ఓ రోజు బీసీ కులాలతో ఐక్య కార్యాచరణ సమావేశం నిర్వహించే అంశంపై చర్చించడం జరిగింది. సమావేశంలో కులాల వారీగా సూచనలు సలహాలు ఇస్తే కమిషన్ ముందు మరింత బలంగా వినిపించే అవకాశం ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



# ఎంఇఓ కార్యాలయం ఎడ్యుకేషనల్ హబ్ గా మహబూబ్ నగర్ !!

## పాలమూరు యూనివర్సిటీ కి యుజిసి నుంచి ఫండ్స్ తీసుకురావడంలో పూర్తి స్థాయిలో ఎఫర్ట్స్ పెట్టినందుకే 100 కోట్ల ఫండ్ వచ్చింది. 9 నెలల శ్రమ తోనే పాలమూరు కు ఇంజనీరింగ్ మరియు లా కళాశాల సాధ్యమైంది. వచ్చే అకాడమిక్ ఇయర్ లో తరగతులు ప్రారంభం ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా త్వరలో ఇంజనీరింగ్ మరియు లా కళాశాల లకు శంకుస్థాపన

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 30**




ఎడ్యుకేషనల్ హబ్ గా మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఈ రోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంఇఓ కార్యాలయం లో జరిగిన ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు కళాశాలల యాజమాన్యాల తో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సియం నియోజకవర్గం లో ఐటిఐ కళాశాల ను అప్ గ్రేడ్ చేసి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని, అలాగే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రత్యేక చొరవ తీసుకుని ఇప్పుడు మన మహబూబ్ నగర్ పాలమూరు విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటు కోసం అనుమతి ఇచ్చారని అందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాలమూరు విశ్వవిద్యాలయానికి లియూజిసి ఫండ్ నుంచి 100 కోట్ల రూపాయలను తెచ్చుటలో మేము పూర్తి స్థాయిలో ఎఫర్ట్స్ పెట్టి 100 కోట్ల రూపాయలు ఫండ్ తీసుకురావడం జరిగిందని తెలిపారు. వచ్చే అకాడమిక్ ఇయర్ లోనే ఇంజనీరింగ్ మరియు లా నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతోందని, మన మహబూబ్ నగర్ జిల్లా విద్యార్థులకు ఇంజనీరింగ్ మరియు లా కళాశాల వల్ల చాలా ప్రయోజనాలు కలుగుతాయి అని ఆయన తెలిపారు. రేపు పాలమూరు విశ్వవిద్యాలయం లో జరిగే కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి గారు ఇంజనీరింగ్ మరియు లా కళాశాల భవనాలకు త్వరలో శంకుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిఇఓ రవీందర్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎంవిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సియంఓ బాలుయాదవ్, ఎఎంఓ శ్రీనివాస్ వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు , ప్రిన్సిపాల్స్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పివి సింధుకు కేటాయించిన స్థలంపై వివాదం

## దానిని కాలేజీకే ఇవ్వాలని స్థానికుల పట్టు

**విశాఖపట్నం,అక్టోబర్29(తెలంగాణ సమాజం):**

విశాఖ నగరంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు కేటాయించిన స్థలం వ్యవహారంలో వివాదం చోటు చేసుకుంది. బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు అకాడమీ, స్పోర్ట్స్ స్కూల్‌కు గత ప్రభుత్వం తోటగురువులో స్థలాన్ని కేటాయించింది. అయితే ఆ స్థలంపై ప్రస్తుతం స్థానికులు ఆందోళనకు దిగారు. ఆ స్థలంలో జూనియర్ కాలేజ్ నిర్మించాలంటూ వారు నిరసనకు దిగారు. జూనియర్ కాలేజ్ కేటాయించాలంటూ ప్రభుత్వాన్ని ఇప్పటికే పలుమార్లు స్థానికులు కోరారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ఇటు బ్మాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఎలా స్పందిస్తారో చూడాలి. 2021, జూన్‌లో అప్పటి జగన్ ప్రభుత్వం పీవీ సింధుకు విశాఖలో రెండు ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీ, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు గాను పీవీ సింధుకు ప్రభుత్వం భూమిని కేటాయించింది.

# ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన(పి ఎం ఎస్ ఎస్ వై )పెద్ద దర్వల్లి !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 30**

కార్యక్రమాన్ని ప్రారంబించి బిజెపి మండల నాయకుడు రఘురాం గౌడ్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈపథకం లో ముధిరాజ్ సంగం వారు అందరూ చేసుకోవాలని చేపలు పట్టే వారు, చేపలు వ్యాపారానికి సంబందించిన వారు అందరు కూడ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అయన సూచించడం జరిగింది. ధీని యొక్క ముక్య ఉద్దేశ్యంఅసంఘటితంగా ఉన్న మత్స్య రంగాన్ని సంఘటితం చేయడంతో పాటు మత్స్య రంగ సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు సాయపడేలా సంస్థాగత ఆర్థిక సాయాన్ని అందించ -డానికి 'ప్రధానమంత్రి మత్స్య సంపద'పథకానికి, అనుబంధ పథకంగా "ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన (పిఎం-ఎం కె ఎస్ ఎస్ వై)"ను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2026-2027 ఆర్థిక సంవత్సరం వరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ పథకం పై రూ. 6,000 కోట్లను చేపలసాగు రంగానికి బీమా కోసం ఖర్చు చేయనున్నారు. 'మత్స్య మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి' (ఎన్ఐఐడీఎఫ్)ని 2025-26 ఆర్థిక సంవత్సరం వరకుపొడిగించింది. పిఎంఎంఎస్ వై లోని సెంట్రల్ సెక్టార్ కాంపోనెంట్ కింద రూ. 6,000 కోట్ల అంచనా వ్యయం(50% -ప్రపంచ బ్యాంకు ఎఎఫ్ డి ఫైనాన్సింగ్ ద్వారా రూ. 3,000 కోట్ల పబ్లిక్ ఫైనాన్స్, మిగిలిన 50% రూ. 3,000 కోట్లు లబ్ధిదారులు/ప్రైవేటు రంగ పరపతి నుండి)తో ఈ అనుబంధ పథకాన్ని అమలు చేయనున్నారు. లబ్ధిదారులు:మత్స్యకారులు, చేపలు (ఆక్వాకల్చర్) రైతులు, చేపల కార్మికులు, చేపల విక్రేతలు, భారతదేశంలో నమోదైన యాజమాన్య సంస్థలు, భాగస్వామ్య సంస్థలు, కంపెనీలు, సొసైటీలు, లిమిటెడ్ లయబిలిటీ భాగస్వామ్యాలు (ఎల్ ఎల్ పి లు), సహకార సంఘాలు, సమాఖ్యలు, స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జి లు), చేపల పెంపకం ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ ఎఫ్ పి ఒలు), చేపల పెంపకం, ఆక్వాకల్చర్ విలువ గొలుసులలో నిమగ్నమైన స్టార్టప్ ల రూపంలోని సూక్ష్మ, చిన్నతరహా సంస్థలు, ఎఫ్ ఎఫ్ పి ఒ లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ పి ఒలు), అలాగే మత్స్యశాఖ ఇతర లబ్ధిదారులను కూడా నిర్దేశిత లబ్ధిదారులుగా చేర్చవచ్చు. ప్రయోజనాలు :దీనివల్ల 1.7 లక్షల మందికి ఉద్యోగాలొస్తాయి. 6.4 లక్షల మంది చిన్న చిన్న వ్యాపారవేత్తలకు, 5,500 మత్స్యకార సొసైటీలకు రుణాలు లభిస్తాయి. వ్యాధుల వల్ల చేపల చెరువులు నష్టపోకుండా బీమా కవచం ఉంటుంది. విలువ జోడించడం ద్వారా ఎగుమతుల్లో పోటీ పెరుగుతుంది. దేశీయంగానూ నాణ్యమైన చేపలు లభ్యమవుతాయి.



# మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి

## ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి

**తెలంగాణ సమాజం కంగ్టి, అక్టోబర్ 29**



నారాయణఖేడ్ నియోజకవర్గంలో మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఏఐటిసి జిల్లా నాయకులు చిరంజీవి ఓ ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి కార్మికులకు చాలీచాలని వేతనాలతో కనీస జీవోలు కూడా అమలు చేసే పరిస్థితిలో కాంట్రాక్టర్లు అధికారులు లేరు ముఖ్యంగా వారికి ఇవ్వాలని ఈఎస్ఐపిఎస్ సౌకర్యాలు కల్పించాలని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు జీవో నెంబర్ ఉన్నా కనీసం దానిపట్ల అధికారుల వెంటనే నిర్లక్ష్యంగా ఉన్న జీవలను వెంటనే వాళ్ళ అన్న అధికారులు వారికి సంబంధించిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఒక్కొక్కరి కార్మికుడు దగ్గర రెండు నుంచి మూడు నెలల వేతనాలు పెండింగ్ ఉందా అన్నారు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు

# ఎన్ఆర్ఇజిఎస్ సోషల్ ఆడిట్ 36 గ్రామపంచాయతీలు

**దోమ అక్టోబర్ 30 తెలంగాణ సమాజం రిపోర్టర్**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం దోమ మండల కేంద్రంలో సోషల్ ఆడిట్ గ్రామపంచాయతీలో చేపట్టిన ఎన్ఆర్ఇజిఎస్ పనులను తనిఖీ చేసి మండలంలోని సామాజిక తనిఖీ ఓపెన్ ఫొరము నిర్వహించడం జరిగినది. ఈ సంవత్సరంలో చేపట్టిన పనులు 806 గాను అందులో %షవస్త్రవ జూఖుఎవత్% 5,42,67,085/- మరియు మెటీరియల్ డబ్బులు 62,15,071/-మొత్తము రూపాయలు 6,04,82,156/-పనులు చేయబడున వాటిని తనిఖీ చేసి వాటి వివరములు మండల్ ఓపెన్ ఫోరంలో వివరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఏపీడి సరళ కుమారి , ఎంపీడీవోలు మహేష్ బాబు, సిటీ జయవర్మ, డివిఓ భార్గవి, అంబుసుమ్బ అధికారి రాములు, ఎస్ఆర్పి గంగారం, ఎమ్మార్వో పురుషోత్తం, ఎఓ ప్రభాకర్, సూపర్డెంట్ నరేందర్, ఏపీవో దస్తయ్య , ఈ సి చంద్రశేఖరు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టీఎలు, ఎఫ్ఎలు, డిఆర్పిలు దోమ మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాయ నూతల నుండి పొద్దుటూరు వరకుఆర్అండ్.బి.రహదారిపనులకు

## శంకుస్థాపనచేసినబట్టివిక్రమార్క 26కోట్లరూపాయలవ్యయంతోరోడ్డుపనులు.

## రాష్ట్రఉపముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధనశాఖలమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 29**

ఖమ్మం.బోనకల్.రావినూతల నుంచి పొద్దుటూరు వరకు రోడ్లు, భవనాల శాఖచే 11 కిలోమీటర్ల రహదారి విస్తరణ, పటిష్ట పనులు 26 కోట్లతో చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బోనకల్ మండలం రావి నూతల గ్రామంలో పర్యటించి ఎం.డి.ఆర్. ప్లాన్ నిధులు 26 కోట్ల అంచనా వ్యయంతో రావినూతల నుండి ప్రొద్దుటూరు వరకు ఆర్ అండ్ బి రహదారి కి.మీ. 0/0 నుండి 11/0 వరకు చేపట్టిన పటిష్ట, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ,బోనకల్ మండలంలో అభివృద్ధి పనులు చేపట్టడంచాలా సంతోషంగా ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రావినూతల నుంచి పొద్దుటూరు వరకు 26 కోట్లతో చేపట్టిన రెండు లైన్ల రోడ్డు విస్తరణ, పటిష్ట పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, బోనకల్ తహసీల్దార్ ఏ. పున్నంచందర్, ఎంపీడీఓ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఆన్లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని

## అడిషనల్.డీసీపీఅడ్మిన్.ప్రారంభించారు విద్యార్థులను

## విశేషంగా ఆకట్టుకున్న ఓపెన్.హౌస్:అడిషనల్.డీసీపీఆడ్మిన్

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 29.**

ఓపెన్ హౌస్"విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుందని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవములలో భాగంగా ( ఫ్లాగ్ డే ) పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సిటీ ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన ఆన్లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ ప్రారంభించారు. అడిషనల్ డీసీపీ స్వయంగా పోలీసులు వినియోగించే ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరించారు. ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆయుధాలు,శ్రమించే తీరు, పనివిధానం,తదితరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసాంఘిక శక్తులు, సంఘ విద్రోహశక్తులు గుమిగూడి అల్లర్లకు పాల్పడే సందర్భాల్లో నివారించేందుకు ఉపయోగించే వివిధ అత్యాధునిక ఆయుధాలు వాటి పనితీరు, టియర్ గ్యాస్ షెల్, వైర్లెస్సెట్, బాడీవోర్న్ కెమెరాలు, బాంబు డిస్పోజబుల్ సిబ్బంది వినియోగించే పరికరాలు,సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్,సమాచారం కోసం ఉపయోగించే మ్యాన్ప్యాక్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యల సందర్భంలో పోలీసు జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్.హ్యాండ్లర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతికపరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, 303తుపాకీ, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, 9 ఎంఎం పిస్టల్, కార్బైన్,ఎంపీ-5కే సబ్మెషిన్ గన్, 0.22 రైఫిల్, 5.56 ఎంఎం ఇన్సాస్, 762ఎంఎం ఏకే 47, టియర్ గ్యాస్ గన్ ఆయుధాల పనితీరును వివరించారు. కార్యక్రమంలో ఆర్ ఐ కామరాజు, ఐటి కోర్ టీమ్ ఎస్సైసత్యనారాయణ పాల్గొన్నారు.





# కేటీఆర్ బావమరిది కుటుంబ దావత్ ని రాజకీయం చేయడం సమంజసం కాదు మాజీ జెడ్పీటిసి ఆంగోత్ లలిత హాతిరాం.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 29.**

ప్రజాపాలనతో ప్రజల సంక్షేమం కోసం ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం పనిచేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యక్తిగత విషయాలను రాజకీయాలు చేయడం దేనికి సంకేతం అని మాజీ జెడ్పీటిసి ఆంగోతు లలిత హాథిరాం ఆరోపించారు. కేటీఆర్ బావమరిది కుటుంబ దావత్ కార్యక్రమం చేసుకుంటే ఇంట్లో డ్రగ్స్ దావతు అంటూ ప్రచారం చేసుకొని రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన అన్నారు. కేటీఆర్ ను ఆయన భార్య ఇమేజ్ ని డామేజ్ చేసేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మాది జెడ్పీటిసి హాథిరాం అన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే కేటీఆర్ బావమరిది ఇంటిపై దాడులు చేశారని ఆయన ఆరోపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ టిఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక నీచ రాజకీయాలకు దిగుతున్నారని అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఆయన తెలిపారు. ఆయన వెంట సతీమణి లలిత హథిరం మాజీ సర్పంచ్ రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.



# మొక్కల రాజశేఖర్ కు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అవార్డు ప్రదానం.

## అవార్డును అందజేసిన చేసిన టిజిఎస్ఆర్టిసి

## తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్.

**(భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ సమాజం జిల్లా బ్యూరో)**

కొత్తగూడెం: హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లోని ఆడిటోరియం లో "యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్" వారి ఆధ్వర్యంలో లో అన్ని రాష్ట్రాల నుంచి అన్ని రంగాల్లో విశిష్ట సేవలు అందించే వారిని గుర్తించి వారిని ఘనంగా సన్మానించడమైనది. వారిలో ఇటీవల 114వ మన్ కి బాత్ కార్యక్రమం లో భారత ప్రధానమంత్రి నరేంద్ర ప్రధాని మోడీ ప్రశంసలు అందుకున్న కొత్తగూడెం కు చెందిన ప్రకృతి ప్రేమికులు కె.ఎన్ రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజ శేఖర్ ఈ అవార్డు టిజిఎస్ఆర్టిసి తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ చేతుల మీదుగా అందుకోవడమైనది. ఈ సందర్భంగా సజ్జానార్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాలని, లేదంటే భవిష్యత్తులో వినాశనము తప్పదని, ఆక్సిజీన్ కూడా కొనుక్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిదులు టిజివిఓ స్టేట్ ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాసరావు, ఫౌండేషన్ సలహాదారులు సంగం వెంకట పుల్లయ్య, సంస్థ వ్యవస్థాపకులు జేబీ బాలు పాలోన్నారు. ఈ సందర్భంగా దామోదర్ సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ జిఎం, రాజీవ్ కుమార్ సింగరేణి ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆకునూరి కనకరాజు సింగరేణి టిబిజికేఎస్ మాజీ అధ్యక్షులు, ఎస్.కె. గౌస్ బాయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహమ్మద్ రజాక్ ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు, తూముల శ్రీనివాస్ ప్రముఖ అభ్యుదయ కవి, నరేందర్ లాయర్, డాక్టర్ బత్తుల కిష్టయ్య, జి. సుగుణ రావు ప్రకృతి వైద్యులు, లగడపాటి రమేష్ చందు, దస్తగిరి టీచర్, గుండపనేని సతీష్ , ఇంగ్లీష్ మీడియా బాలు, బరిగెల భూపేష్ వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మహమ్మద్ ముస్తఫా రామవరం పరిరక్షణ సమితి, కన్న రక్త దాత, జాకీర్ కిరాణా రామవరం, తదితరులు అభినందించారు.




# పెండింగ్ లో ఉన్న ట్రైకర్ సబ్సిడీ నిధులను విడుదల చేయాలని సబ్ కలెక్టరేట్ అధికారికి వినతి పత్రం.

**మిర్యాలగూడ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 29.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న ట్రేకర్ నిధులను విడుదల చేయాలని టి జీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరవత్ లింగానాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ట్రైకార్ నిధులను ఉద్దేశించి టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగ నాయక ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ పరిపాలన అధికారికి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు ట్రైకర్ నిధుల కింద 32 వేల 122 మంది లబ్ధిదారులు ఉన్నారని సుమారు 25 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేసి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. గ్రూప్ 1 ఎస్సీ ఎస్టీ బీసీ వాళ్లకు ఉన్న 49 జీఓను రద్దు చేయాలన్నారు. గురుకుల కోచింగ్ సెంటర్ లను ఉచితంగా ఏర్పాటుచేసి వివిధ ప్రవేశ పాఠశాలల అధిక ఫీజులను అరికట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ ల భూములకు పాసు పుస్తకాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. రుణమాఫీ కానీ ఎస్సీ ఎస్టీ బీసీ పేదవారికి ప్రత్యామ్నాయంగా రుణాలు మాఫీ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు వలపట్ల వెంకన్న డి శివాజీ,శారద శివ రమేష్ వినయ్ తదితరులు ఉన్నారు.



## దామరచర్ల ప్రభుత్వ భూముల అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించిన రెవెన్యూ అధికారులు- తెల్లవారుజామునే హైడ్రాతరహా కూల్చివేతలు.

మరిన్ని కబ్జాలను పూర్తిస్థాయి విచారణ అనంతరం తొలగిస్తాం. తహసిల్దార్ జవహర్లాల్ నాయక్.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 29.**

ఈ సమాజంలో అవినీతి అక్రమాలు అన్యాయాలు ఏ రోజైనా వెలుగులోకి వస్తాయనేది మాత్రం అందరికీ తెలిసిన సత్యం. ప్రస్తుతం ఇదే తరహాలో దామరచర్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 825 లోని అత్యంత విలువైన అసైన్డ్ భూమి అక్రమ కబ్జా అని గతంలో తేల్చి నోటీసులు ఇచ్చి బోర్డు బాతారు.సోమవారం తెల్లవారుజామున ఎట్టకేలకు ఈ అసైన్డ్ భూమిపై ఉన్న అక్రమ నిర్మాణాలను అన్నిటిని భారీ పోలీస్ బందోబస్తు నడుమ హైడ్రా తరహాలో రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.ఇట్టి భూమిని రెవెన్యూ అధికారులు తమది అని అడ్డుకోగా గత ప్రభుత్వ రాజకీయ అండదండలతో ఏదో రకంగా తప్పించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ సందర్భంగా తాసిల్దార్ జహార్ లాల్ నాయక్ మాట్లాడుతూ ఏది ఏమైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొన్న వారు ఎవరైనా రెవెన్యూ చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మరిన్ని కబ్జాలపై పూర్తిస్థాయి విచారణ చేపడుతున్నామని అనంతరం వాటిపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వీరబాబు,ఎస్సై వీర శేఖర్, డిప్యూటీ తాసిల్దార్ సైదులు ఆర్ఐ సతీష్, సురేంద్ర సింగ్ పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.






## శాంతినికేతన్ లో ఘనంగా సెమి దీపావళి వేడుకలు- ప్రిన్సిపల్ లిమామేరి.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 29.**

దామరచర్ల మండల కేంద్రంలోని శాంతినికేత్ ఉన్నత పాఠశాలలో సెమి దీపావళి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు దీపావళి ప్రాశస్త్యాన్ని తెలుపుతూ నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు శ్రీకృష్ణుడు సత్యభామ నరకాసురుడు బాణాసుర రుపాలలో విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శన పలువురిని మెప్పించింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ లిమా మేరీ ఉపాధ్యాయులు బైరం సత్యనారాయణ శేఖర్ వెంకట్ భీష్మ హనుమాన్ శ్రీను జాన్ పీటర్ సునీత సులోచన తదితరులు పాల్గొన్నారు.





## శ్రీనివాస మంగాపురంలో పవిత్రోత్సవాలు

**తిరుపతి,అక్టోబర్29(తెలంగాణ సమాజం):**

తిరుపతి శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు. స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎనుముల కాదు..ఎగవేతల రేవంత్ రెడ్డి

ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం

దేవుళ్లపై ఒట్టేసి..మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం

అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

వనపర్తి సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**వనపర్తి,అక్టోబర్29(తెలంగాణ సమాజం):**



నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్ రావు మండిపడ్డారు. రూ.45వేలకోట్లని.. రూ.29వేలకోట్లు అని.. రూ.17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట రూ.1.50లక్షల కోట్లు కేసీఆర్ రైతులకు ఇచ్చిండు కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు డెడ్‌లైన్, పేపర్ హెడ్‌లైన్ మారినయన్నారు.గతంలో వనపర్తిని వలసల వనపర్తి అనేవారని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక బుద్ధారం బ్రాంచ్ కెనాల్, ఘనపురం తవ్వించామన్నారు. కేసీఆర్‌తో వలసల వనపర్తిని వరికోతల వనపర్తి అయ్యిందన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ తెచ్చారన్నారు. వనపర్తిని సరస్వతి నిలయం చేసింది నిరంజన్ రెడ్డేనన్నారు. జీవో29 తెచ్చి ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు రాకుండా చేస్తున్నడు అన్యాయం అంటే పిల్లల ఈపులు పగల కొడుతున్నడని అన్నారు. ముఖ్యమంత్రిగా సమస్యలు పరిష్కరించడంలో ఫెయిల్ అయ్యారని.. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నారు. అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కరెంట్ బిల్లులు పెంచవద్దని కోట్లడితే పెంచలేదని అన్నారు. బీఆర్ఎస్ పోరాటం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ మెడలు వంచి రైతుబంధు ఇప్పిస్తానన్నారు. మహిళలకి 2500 మహాలక్ష్మి, ఆటో డ్రైవర్లకు, వ్యవసాయ కూలీలకు చెప్పినట్లు హామీలు ఇవ్వాలన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. తెలంగాణ భవన్‌లో లీగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. 480 మందికి స్టే తెచ్చామన్నారు. అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని.. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నామని హరీష్‌రావు హెచ్చరిం చారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హమీలు నెరవేర్చేవరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు..లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎం రేవంత్‌రెడ్డికు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా అని హరీష్‌రావు నిలదీశారు. పత్తి రైతులకు మద్దతు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ ప్రభుత్వం మెడలు వంచుతామని హరీష్‌రావు వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల బాకీ పడిందని అన్నారు. పోరాటాలతోనే సమస్యల పరిష్కారం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు.

# పత్తి కొనుగోళ్లల్లోరైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలుచేట్టా

రాష్ట్రరెవెన్యూ,హౌజింగ్,సమాచారశాఖలమంత్రిపొంగులేటిశ్రీనివాసరెడ్డి

జిల్లావ్యాప్తంగా9కాటన్.జిన్నింగ్.మిల్లుల్లోపత్తికొనుగోలుకేంద్రాలుఏర్పాటుచేసినట్టుమంత్రి తెలిపారు

**ఖమ్మం, తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్. 29.**



రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం గోల్ తాండ లోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో సిసిఐ చే ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,భారీ వర్షాల కారణంగా పత్తి రైతులకుఎంతో నష్టం వాటిల్లిందని అన్నారు. జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాల్లో పత్తి పండించగా,18 నుండి 20 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి అంచనా ఉండాలన్నారు. 9 కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో సిసిఐ కొనుగోలు ఏర్పాటుచేసి, మద్దతు ధరకు రైతుల నుండి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వ నిబంధనల 8 నుండి 12 శాతం వరకు తేమ ఉన్న పత్తి కి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని తేమ శాతం ఉన్న రైతు నుండి అర కిలో తరుగు రూపేణా కట్ చేసిన ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదోడి ప్రభుత్వం,ఇందిరమ్మ రాజ్యంలో ఏ రైతుకు ఇబ్బంది కల్గవద్దని విప్లవాత్మక చర్యలుచేపడుతున్నట్లు అన్నారు. కేవలం 25 రోజుల్లోనే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్లు, ఇంకనూ 13 వేల కోట్ల రుణమాఫీ రాబోయే డిశంబర్ లోగా పూర్తి చేతామని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ అర్హులైన రైతులందరికీ చేస్తామని మంత్రి అన్నారు. కుల,మత, పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికి దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని వచ్చే నెల1, 2 తేదీల్లో ప్రారంభించనున్నట్లు, మొదటి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు, విడతల వారిగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి అన్నారు.రైతులు పండించిన సన్న రకం వడ్లకు క్వింటాలుకు 5 వందల బోనస్ అదనంగా చేస్తున్నట్లు మంత్రి అన్నారు.ధాన్యం లో తేమ శాతం నిబంధనల మేరకు వచ్చేలా ఒకట్రెండు రోజులు ఇంటివద్దనే ఆరబెట్టి తీసుకురావాలని మంత్రి తెలిపారు.కొనుగోలు కేంద్రం వద్ద రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్ ఉంటుందని,ఏ ఇబ్బంది,ఫిర్యాదు ఉన్న ఆ నెంబర్ కి ఫోన్ చేయాలని, అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపడతారని మంత్రి అన్నారు.అంతకుముందు మంత్రి తిరుమలాయపాలెం మండలం బీరోలు పెద్ద చెరువు కు రూ.3 కోట్లతో చేపట్టనున్న చెరువు ఆధునికీకరణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఆధునికీకరణ పనుల్లో భాగంగా చేపట్టనున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వర్క్ ఆర్డర్ ప్రకారం పనుల నాణ్యత లో రాజీ లేకుండా,అగ్రిమెంట్ తేదీ లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు అరునాథ్ బాబు ముదిరాజ్ జిల్లాకాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ సిలార్ సాహెబ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైనజర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు దక్కడమే ఏకైక లక్ష్యం

జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ముందుకేళ్తాం

వారం రోజులవ్యవధిలోసభ్యత్వాల జారీ పక్రియను పూర్తి చేయాలి

ఏకతాటిపైకివచ్చినమూడుజర్నలిస్టు యూనియన్ల సంయుక్త ప్రకటన

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 29**

ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులందరికి వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలు దక్కడమే ఏకైక లక్ష్యమని ,ఈ లక్ష్యసాధన కోసం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ముందుకు సాగాలని మంగళవారం ఖమ్మం నగరంలో జరిగిన మూడు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ల సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది.ఇప్పటికే ఇళ్ళ స్థలాల పక్రియ అలస్యం అయ్యిందని ,దీపావళీ అనంతరం ఈ పక్రియ మరింత వేగిరపర్చేందుకు మూడు యూనియన్లు స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి సంపూర్ణ సహకారం అందించాలని నిర్ణయం తీసుకుంది.పదవులు ముఖ్యం కాదు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కడమే తక్షణ కర్తవ్యంగా ముందుకు సాగాలని సమావేశం అభిప్రాయపడింది.ఖమ్మం నగరంలో టి ఎన్ జివో కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశానికి ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ ప్రతినిధులు హాజరయ్యారు.సుధీర్ఘ చర్చల అనంతరం అర్హులైన జర్నలిస్టులందరికి సత్వరమే ఇళ్ళ స్థలాలు దక్కేందుకు హౌజింగ్ సోసైటితో కలిసి కార్యచరణలోకి దిగాలని సమావేశం అభిప్రాయపడింది.ఇందుకుగాను జిల్లాకు చెందిన డిప్యూటి ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్ తోపాటు రాష్ట్ర రెవెన్యూ,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులను, జిల్లా కలెక్టర్ ను , సంబంధిత అధికారులను మూడు జర్నలిస్ట్ సంఘాల కు చెందిన 9మంది మంది స్టిరింగ్ కమిటి సభ్యులు ,హౌజింగ్ సోసైటి బాధ్యులు ఉమ్మడిగా కలిసి జర్జలిస్టులందరికి సత్వరమే ఇళ్ళ స్థలాలు అందేవిధంగా విన్నతిపత్రాన్ని అందజేసి వారి సంపూర్ణ సహకారాన్ని కోరాలని తీర్మాణించాయి.అక్రిడేషన్ కలిగిఉండి సొసైటి నిర్ణయించిన కాలపరిమితి ఉన్నవారికే హౌజింగ్ సోసైటిలో సభ్యత్వాల రశీదులు ఇవ్వాలని నిర్ణయించాయి.రానున్న వారం రోజుల వ్యవధిలోనే సభ్యత్వాల రశీదుల జారీ పక్రియను పూర్తి చేయాలని మూడు యూనియన్ల ప్రతినిధులు అభిప్రయపడ్డారు. ఇందుకుగాను నవంబర్ 2న మూడు జర్నలిస్ట్ యూనియన్లకు చెందిన సమన్వయ కమిటి సభ్యులు సొసైటి డైరెక్టర్లతో సమావేశం కావాలని నిర్ణయించాయి.మూడు యూనియన్లతో ఏర్పాటైన సమన్వయ కమిటి సలహాలు,సూచనలను సొసైటి గౌరవించాలని కూడా తీర్మాణం చేయడం జరిగింది.ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) తరుపున ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నాయకులు నర్వనేనివెంకట్రావ్,టియుడబ్ల్యుజె(టిజెఎఫ్) నుంచి జిల్లా అధ్యక్షులు ఆకుతోటఆదినారాయణ,కార్యదర్శి చిర్రా రవి, జిల్లా నాయకులు బి.ఉదయ్ కుమార్ ,టియుజెఎఫ్ (ఎఫ్) నుంచి జిల్లా అధ్యక్షులు పల్లా కొండల్ రావు,జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

మద్యంతో కెటిఆర్ దీపావళి వేడుకలు
దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి
తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
మూసీ సునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్రచేస్తా
నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం
మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు
త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం
హైడ్రావల్ల రియల్ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు
దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను
ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్,అక్టోబర్29(తెలంగాణ సమాజం):**

దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత వచ్చింది.సినిమాల్లో రాజమౌళి, వర్మ.. ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ.7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం లోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేది లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్ వివరించారు. మూసీ కోసం భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. ఫీజు రీయింబర్స్ మెంట్ చేశాం అని అన్నారు.



# గుండాల గ్రామంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు

**దోమ అక్టోబర్ 30 తెలంగాణ సమాజం రిపోర్టర్**

దోమ మండలము గుండాల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిధులతో గ్రామంలో ప్రధాన చౌరస్తా గ్రామ పంచాయితీ అంబేద్కర్ విగ్రహం దగ్గర హైమస్ట్ విధి లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది...ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడిగిన వెంబడే వీధి దీపాల కు తన నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే కి గుండాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు.. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టి కి తెస్తే సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

**తెలంగాణ సమాజం(గూడూరు ప్రతినిధి)అక్టోబర్ 29**

మహబూబాబాద్. జిల్లా గూడూరు మండల కేంద్రంలో మెడ్ వెస్ట్ గ్రానట్ ప్రైవేట్ లిమిటెడ్ తీగలవేణి ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగల వేణి విద్యార్థి మరియు విద్యార్థులకు 41 సైకిళ్ల పంపిణీ మంగళవారం చేయడం జరిగినది మెడ్ వెస్ట్ తరఫున జిఎం మూల వినయంధర్ రెడ్డి అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య మరియు హెచ్ఆర్ రామకృష్ణ స్కూలు ప్రధానోపాధ్యాయులు ఫారూఖ్ ఉపాధ్యాయులు పురుషోత్తం, సంపత్,ధర్మ, సాంబయ్య,, నాగరత్న, రాంప్రసాద్,రవి, రఫీ, లక్ష్మయ్య, రాణి, ప్రభాకర్ మరియు పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా మెడ్ వెస్ట్ వారిని సన్మానించడం జరిగింది.







# మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పాత్రికేయుల సమావేశం !!

మహబూబ్ నగర్ జిల్లా కల సాకారమైంది ఇంజనీరింగ్ మరియు లా కళాశాల లకు త్వరలో సియం శంకుస్థాపన వచ్చే సంవత్సరం తరగతులు ప్రారంభించడం జరుగుతుంది. ఉన్నతమైన విద్యపైన అవగాహన ఉంది కాబట్టి మన జిల్లా వాసుల కల సాకారమైంది ముఖ్యమంత్రి గారి సూచనలు, మా పరిచయాలతో పాలమూరు యూనివర్సిటీ కి 100 కోట్లు ఫండ్ వచ్చింది , దక్షిణ భారతదేశంలో కేవలం రెండు యునివర్సిటీ లకే 100 కోట్లు వచ్చాయి. ఒదులో మన పాలమూరు ఒకటి ఎన్నికల ముందు జేఎన్టీయూ వచ్చింది అని ప్రచారాలు చేసుకున్నారు.??తొమ్మిది నెలల శ్రమ కు క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం సంతోషం నింపింది

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 30**

మహబూబ్ నగర్ జిల్లా ప్రజల కల సాకారమైంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ రోజు మహబూబ్ నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో




ఆయన మాట్లాడుతూ తొమ్మిది నెలల మా శ్రమ కు ఫలితంగా మొన్న క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చొరవ తో పాలమూరు యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కళాశాల మరియు లా కళాశాల ఏర్పాటుకు అనుమతి లభించింది అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉన్నతమైన విద్యపైన సంపూర్ణమైన అవగాహన కలిగి ఉంది కాబట్టి యునివర్సిటీ లోనే ఇంజనీరింగ్ మరియు లా కళాశాల లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని ఒప్పించి, పట్టుబట్టి, అనుమతి వచ్చే వరకు ఎన్నో పర్యాయాలు అందరిని కలిసి చాలా కాలంగా ఉన్న మన మహబూబ్ నగర్ ప్రజల ఆకాంక్షకు బాసటగా నిలిచి, వచ్చే విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో ఇప్పటి వరకు కేవలం కాకతీయ, ఉస్మానియా, జేఎన్టీయూ లలో మాత్రమే యునివర్సిటీ లలో మాత్రమే ఇంజనీరింగ్ ఉన్నాయని, ఇప్పుడు మన పాలమూరు యూనివర్సిటీ కూడా వాటితో కలవడం ఆనందం గా ఉంది అని ఆయన చెప్పారు. యునివర్సిటీ లలో కళాశాల ఉంటే చాలా లాభాలు ఉన్నాయని, కేంద్రం నుంచి, మరియు యుజిసి నుంచి ధారాళంగా నిధులు వచ్చే అవకాశం ఉంటుంది అని, ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకున్నా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి మొదలు ఆర్థిక మంత్రి, ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రెటరీ ఇలా అందరిను ఒప్పించి, జీవో ఇస్తే చాలు, తరగతలు నిర్వహించుకుంటామని , ఇప్పటికే భవన నిర్మాణం మొదలు పెట్టామని చెప్పి వారికి వివరించామని ఆయన చెప్పారు. పాలమూరు యూనివర్సిటీ లో రీసెర్చ్ సెంటర్ బిల్డింగ్ నిర్మాణం చేస్తున్నాం కాబట్టి మొదటి సంవత్సరం ఆ బిల్డింగ్ లో తరగతులు నిర్వహిస్తారు అని ఆయన చెప్పారు. త్వరలోనే సియం గారి చేత శంకుస్థాపన చేసి, సంవత్సరం లోపు ఇంజనీరింగ్ మరియు లా కళాశాల నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈమధ్యనే 68 కోట్లతో ఐటిఐ కళాశాల ను ఎటిసి గా అప్ గ్రేడ్ చేసి భవనాలకు ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసిన విషయం గుర్తు చేశారు. మాకు విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యమని, రైతుల భవిష్యత్తు ముఖ్యమని, నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పన ముఖ్యమని తెలిపారు. మాకు ఎలాంటి భేషజాలు లేవని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంజనీరింగ్ మరియు లా కళాశాల మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేయడం మన ధర్మం అని అందుకు విద్య పైన మమకారం ఉన్న వారు, విద్యావంతులు అందరూ రేపు పాలమూరు యూనివర్సిటీ లో నిర్వహించే సభకు స్వచ్ఛందంగా రావాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజె బెనహర్, ఐఎన్ టి సి రాములు యాదవ్, కౌన్సిలర్ ఖాజా పాష, బుద్దారం సుధాకర్ రెడ్డి, లింగం నాయక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై చర్చ

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బాబు

**విజయవాడ,అక్టోబర్29(తెలంగాణ సమాజం):**

బడ్జెట్ సమావేశాలపై సిఎం చంద్రాబు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వివరించినట్లు సమాచారం. బుధవారం జరగబోయే అసెంబ్లీ సమావేశాల కార్యచరణ గురించి గవర్నర్‌కు సిఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం. అలాగే బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలంటూ గవర్నర్‌ను సీఎం చంద్రబాబు కోరినట్లు సమాచారం.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలతోపాటు రాష్ట్రంలో శాంతి భద్రతలపై గవర్నర్ జస్టిస్ నజీర్‌కు సీఎం వివరించినట్లు తెలుస్తుంది.గత సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టలేదన్న సంగతి అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అలాగే బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాలను సైతం ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం. అదే విధంగా ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను సైతం సీఎం హోదాలో చంద్రబాబు.. గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అందుకు సంబంధించిన కేసులపై తీవ్ర రాజకీయ దుమారం రేగుతుంది.

తెలంగాణ సమాజం

## ట్రై కార్ సబ్సిడీ రుణాలు విడుదల చేయాలని కోరిన తెలంగాణ గిరిజన సమైక్య

**తెలంగాణ సమాజం (మహబూబాబాద్ ప్రతినిధి) అక్టోబర్ 29**

తెలంగాణ రాష్ట్రంలో 265 కోట్ల పెండింగ్లో ఉన్న ట్రై కార్ సబ్సిడీ రుణాలు విడుదల చేయాలని తెలంగాణ ట్రై కార్ సబ్సిడీ రుణాలు విడుదల చేయాలని కోరిన తెలంగాణ గిరిజన సమైక్య ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్ సార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా గిరిజనుల యొక్క ట్రైకర్ సబ్సిడీ నిధుల పైన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చి గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలతో రవీందర్ నాయక్ గౌరవ అధ్యక్షులు బానోతు లింగయ్య నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలోఉన్న సందర్భంగా గిరిజనులకు సంబంధించినటువంటి ట్రైకార్ సబ్సిడీ నిధులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 2 .65 కోట్ల పెండింగ్ ట్రైకర్ సబ్సిడీ నిధులను చేయకపోవడం వల్ల గిరిజనులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు గత ప్రభుత్వం గిరిజనులను ఆదుకున్న పాపాన పోక కనీసం గిరిజనలకు సంబంధించినటువంటి ట్రైకార్ సబ్సిడీ రుణాలను గిరిజనలకు ఇవ్వకపోతే చాలామంది గిరిజనులు ఆర్థిక భారంతో ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భంగా గత ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడంలో గిరిజన సమైక్య కూడా పెద్దన్న పాత్ర పోషించింది అన్నారు గత ప్రభుత్వంలో ఉన్నటువంటి పెండింగ్ బిల్లులను అధికారులకు వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల వైపున ఆలోచించి ట్రైకర్ సబ్సిడీ రుణాలను విడుదల చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజనలకు మల్ల కొత్తగా కూడా ట్రైకర్ సబ్సిడీ నిధులను విడుదల చేయాలని వారు అన్నారు కార్యక్రమంలో పాల్గొన్న వారు యాక్యా నాయక్. ధరావత్ నరేష్ పాల్గొన్నారు.



# శిలాజ ఇంధనాలతో పెనుముప్పు

## గ్లోబల్ వార్మింగ్‌కు ఇదే కారణం ఆందోళనకరంగా ఢిల్లీ వాతావరణ కాలుష్యం

**న్యూఢిల్లీ,అక్టోబర్29(తెలంగాణ సమాజం):**

శిలాజ ఇంధనాల పెరుగుదలతో ప్రపంచానికి పెనుముప్పు తప్పదని ఓ నివేదిక తేల్చింది. బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలను విపరీతంగా వాడుతుండటంతో.. గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతుందని.. దీంతో లక్షలాది మందిప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంది. దీనికి సంబంధించిన విపరీత పరిణామాల కారణంగా అనేక రకాల నస్టాలరు చవిచూస్తున్నాం. భవిష్యత్తులో మరింత తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆ నివేదిక హెచ్చరించింది. ఒక్క భారత్‌లోనే 2 నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని ఓ నివేదిక ఇప్పటికే వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ వంటి పలు సంస్థలకు చెందిన నిపుణులు ఈ నివేదనకు రూపొందించారు. ఈ శతాబ్దం చివరి నాటికి గ్లోబల్ వార్మింగ్ 2.7 డిగ్రీల సెల్సియస్ పెరగనుందని నివేదిక తెలిపింది. ఈ శిలాజ ఇంధనాల వాడకం వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా.. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఆ నివేదిక వెల్లడించింది. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్య కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలని ప్రపంచ దేశాలకు సూచించారు. శిలాజ ఇంధనాల పెరుగుదలతో ఆహార భద్రత, అంటు వ్యాధుల వ్యాప్తి, అధిక ఉష్ణోగ్రతలు, విద్యుత్ సంక్షోభం, గాలి కాలుష్యం వంటివి పెరుగుతాయని హెచ్చరించింది. మరణాల రేటు కూడా గణనీయంగా పెరుగుతుందని నిపుణులు హెచ్చరించారు. శిలాజ ఇంధనాలకు రాయితీలు ఇవ్వడం తగ్గించాలని సూచించారు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే వినాశనం తప్పదని చెప్పారు. మరోవైపు ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ మరోసారి పెరిగింది. పూర్ కేటగిరి నుంచి వెరీ పూర్ కేటగిరికి చేరింది. దీంతో గాలిలో నాణ్యత తగ్గింది. దీపావళి తరువాత నుంచి ఎయిర్ క్వాలిటి తగ్గుతందని అధికారులు చెబుతున్నారు. పొల్యూషన్ కారకాలు వాతావరణంలో పెరిగి పోయాయని వాతావరణ శాఖ



అధికారులు అన్నారు. దేశరాజధాని ఢిల్లీలో వరుసగా ఆరు రోజుల తర్వాత మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ కాస్త మెరుగుపడింది. అయినప్పటికీ ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. మంగళవారం ఉదయం 9 గంటలకు దేశరాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 272గా నమోదైంది. అత్యధికంగా ముండకా ప్రాంతంలో ఏక్యూఐ 327 తో అధ్వాన స్థితికి చేరినట్లు తెలిపింది. ఇక ఆనంద్ విహార్‌లో 318, అయా నగర్‌లో 313, వజీర్‌పూర్‌లో 307, పట్‌పర్ గంజ్‌లో 296, ఆర్కేపురంలో 295, రోహిణి ప్రాంతంలో 287, ఓఖ్లాఫేజ్ ?2 లో 265, ఐటీవో ప్రాంతంలో 261, లోధీ రోడ్డులో 255, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 247, అరబిందో మార్గ్‌లో 240గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే. గత వారం రోజుల నుంచిదేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగులబెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

# బీసీ గర్జనకు భారీగా తరలిరావాలి

## బీసి గర్జన పోస్టర్ ఆవిష్కరణ లో బీసీ సంఘం నాయకులు

**మిర్యాలగూడ తెలంగాణ సమాజం ప్రతినిధి:**

మిర్యాలగూడలో నవంబర్ 3న జరుగు బీసీ గర్జనకు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు కూడా గ్రామ గ్రామాన వేలాదిగా తరాలి రావాలని బీసీ సంఘం నాయకులు తమ్మడ బోయిన అర్జున్, కోల సైదులు,చేగొండి మురళీ యాదవ్, దాశరాజు జయరాజు మిర్యాలగూడ పట్టణంలో బీసీ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో పోస్టర్ విడుదల చేశారు మిర్యాలగూడ నియోజవర్గంలో ఉన్న ఐదు మండలాలలో వేలాదిగా తరలిరావాలని కోరారు, కార్యక్రమంలో పున్నా రాములు, ఈశ్వర చారి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బిక్షం, బీసీ యువజన నాయకులు పాల్గొన్నారు




# మలీదు జగన్ బౌద్ధికకాయాన్ని సందర్శించిన జిల్లా మంత్రులు

## ఖమ్మం కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ మళ్లీ జగన్ అకాల మరణం బాధాకరం

**ఖమ్మంతెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 29**

ఖమ్మం కార్పొరేషన్ మూడో డివిజన్ కార్పొరేటర్ మలిద్ జగన్అకాల మరణం బౌద్ధిక కాయానికి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా మంత్రులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నగర పాలక సంస్థ మూడో డివిజన్ కార్పొరేటర్ మలి ద్ జగన్ అకాల మరణానికి గురికావడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేస్తూ భావోద్యానికి గురైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు మంత్రులకు ప్రధానఅనుచరుడైన జగన్ బౌద్ధకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలో చురుకుగా పని చేసే మంచి మిత్రుని కోల్పోయామని అతని సేవలు మరవరాని అని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల శాఖ సంస్థ చైర్మన్. రాయల నాగేశ్వరరావు.పలువురు కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ కమ్మర్తపు మురళి నల్లమలవెంకటేశ్వరరావు నగర మేయర్ పునుకొల్లు నీరజమరియు జిల్లా కలెక్టర్ ముజుమ్మిలఖాన్ హాజరై ఘన నివాళులు అర్పించారు



# ఇందిరా మహిళా డెయిరీలో గోఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్ర బట్టి విక్రమార్క





**దేశం మన వైపు చూసేలా**

**ఇందిరా మహిళాడెయిరీవిజయంసాధించాలి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన**

**శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క**

**మల్లు వ్యవసాయఆదాయంతోపాటుమరో**

**ఆదాయమార్గంకోసంఇందిరా**

**మహిళాడెయిరీ ఏర్పాటు**

**ప్రతి సభ్యురాలికి సబ్సిడీపై**

**2 పాడి పశువులు పంపిణీ**

**ఇందిరామహిళాడెయిరీద్వారా**

**పాలతోనెలకు25కోట్లసంపాదనకుఅవకాశం**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 29**

ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కదేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర మండల కేంద్రం, సిరిపురంలో పర్యటించారు.సిరిపురంలో 26 కోట్ల అంచనా వ్యయంతో సిరిపురం నుండి నెమలి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్ట పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాతబడి శిధిలావస్థలో ఉన్న కళాశాల గదులను, లైబ్రరీ, ప్రిన్సిపాల్ రూం లలో వెళ్లి పరిశీలించి ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు ఫోన్ లో మాట్లాడి వెంటనే కళాశాలను సందర్శించి, కంప్లీట్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు.మధిర రెడ్డి గార్డెన్స్ లో ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరించి మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,మధిర అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి మహిళల చేతపాలవ్యాపారంచేయించేందుకు ఇందిరా మహిళా డెయిరీ సంస్థను ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష నేడు నెరవేరుతుందని అన్నారు.గతంలో ఆహార ధాన్యాలు దొరకకపోవడం వల్ల దేశంలో కోట్ల మంది ప్రజలు ఆకలితో మరణించారని, దీనిని గమనించిన దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పించారని, ఆయన వేసిన పునాదులతో అనేక నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించు కున్నామని, దీని వల్ల నేడు మనకు సరిపోయే ఆహార ధాన్యలే కాకుండా ప్రపంచానికి ఎగుమతి చేసే స్థాయికి మన దేశం ఎదిగిందని అన్నారు.నాగార్జునసాగర్ బహుళ సార్థక ప్రాజెక్టు ద్వారా మధిర నియోజక వర్గం పరిసర ప్రాంతాల్లో ఆయకట్టు నీరు రావడం వల్ల పంటలు పండిస్తూ, పిల్లలను చదివిస్తున్నారని అన్నారు. వ్యవసాయ ఆదాయానికి తోడు పాడి రైతుల ఆదాయం జత చేస్తే కుటుంబాలు మరింత నిలదొక్కుకుంటాయనే ఆలోచనతో ఇందిరా మహిళా మహిళా డెయిరీను 2013 లో రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. మధిర ప్రాంతం పరిధిలో వ్యవసాయాధారిత జీవనం తప్ప మరో దారి లేదని, దీనిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. నాగార్జునసాగర్ తో పాటు కట్టలేరుపై, మున్నేరుపై ఆనకట్ట నిర్మించుకొని సాధ్యమైనంతవరకు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నామని, డ్రిప్ ఇరిగేషన్ కూడా తయారు చేసుకున్నా మని అన్నారు.మహిళలు పాడి పరిశ్రమలపై దృష్టి సారించి ఆదాయం సంపాదించేలా స్వశక్తి మహిళా సంఘాలచే పాడి పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. కుటుంబంలో తండ్రి వ్యవసాయం ద్వారా ఆదాయం సమకూరిస్తే, తల్లి పాడి పశువుల ద్వారా కొంత ఆదాయం సంపాదించి కుటుంబం మెరుగైన జీవనం సాగించేందుకు సహాయపడుతుందని, ఇటువంటి అనేక ఉదాహరణలు మనందరికీ తెలుసని అన్నారు.కుటుంబం దగ్గర డబ్బులు ఉంటే పిల్లలను మంచి చదువులు చదివిస్తారని,చదువు కున్న పిల్లలు కుటుంబాల స్థితిగతులను పూర్తిగా మారుస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్నె, మజ్జిగ, పెరుగు,నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోవాలనే కలతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు కోసం 9.5 ఎకరాల స్థలం సేకరించి భూమి పూజ కూడా చేసామని, ప్రత్యేక రాష్ట్ర విభజన ఉద్యమాలు, గత ప్రభుత్వం మహిళల పట్ల ఆలోచన లేకుండా ఈ డెయిరీనీ పక్కన పడేసిందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆపడంతో పాటు మహిళల 500 రూపాయల తినేసారని గతంలో తప్పుడు ప్రచారాలు కూడా చేశారని, మహిళలు ఇచ్చిన డిపాజిట్ సొమ్ము ఎవరు కొట్టేయకుండా జాగ్రత్తగా కాపు కాయడం జరిగిందని, నేడు దాదాపు 40 లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ఇందిరమ్మ రాజ్యం రాగానే మొదటి సమావేశం ఇందిరా మహిళా డెయిరీ పైనే నిర్వహించామని అన్నారు. 20 వేల మహిళలు ఇందిరా మహిళా డెయిరీలో సభ్యులుగా ఉన్నారని,వీరికి తల రెండు పాడి పశువులు అందిస్తామని, దీని ద్వారా రోజూ దాదాపు 2 లక్షల 40 వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని, నెలకు 25 కోట్లకు పైగా మహిళలు సంపాదించే అవకాశం ఉందని అన్నారు. పాలు మాత్రమే కాకుండా మజ్జిగ, నెయ్యి, వెన్నె, స్వీట్స్ అమ్మకాలు కూడా కలిపితే సంవత్సరానికి ఇందిరా మహిళా డెయిరీ టర్నోవర్ 500 కోట్లు దాటుతుందని అన్నారు. దేశం మొత్తం ఇందిర మహిళా డెయిరీ వైపు చూసేలా అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో ఉన్న బిడ్డ చదువుకోవాలని, కుటుంబ అవసరాల కోసం ఎవరి దిక్కు చూసే పరిస్థితి రావద్దని, ఇతరులకు సాయం చేసే దిశగా కుటుంబాలు ఎదగాలని, ఆ దిశగా ఇందిరా మహిళా డైరీ విజయం సాధించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు.ప్రజల ఆశీర్వాదంతో గత ప్రభుత్వం పెట్టిన ఆర్థిక ఇబ్బందులను సైతం అధిగమిస్తున్నా మని,గతంలో చేసిన అప్పుల భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని, ఈ భారం అధికంగా ఉన్నప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామని, దసరా నాడు బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ ను ప్రారంభించామని, దీపావళి సందర్భంగా ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరణ చేశామని అన్నారు. దేశంలో మరే డెయిరీ సాధించని లక్ష్యాలను ఇందిరా మహిళా డెయిరీ విజయాలు సాధించాలని, అమూల్ డైరీ, విజయ డెయిరీ, హెరిటేజ్ డెయిరీలను మించి మనం వ్యాపారం చేయాలని,ఆ రోజు కూడా వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీలో పాల ఉత్పత్తి నుంచి విక్రయం వరకు మహిళలే ఉండేలా కార్యాచరణ తయారు చేశామని అన్నారు.గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశామని, 5 మండలాల్లోనీ నిరుద్యోగ యువతకు పశువుల దాణా తయారీ, ప్యాకింగ్ సరఫరా యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. పశువులకు అవసరమైన దాన, పచ్చి గడ్డి ఇంటి దగ్గరికి వచ్చే విధంగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. పశువుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అంబులెన్స్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉప ముఖ్యమంత్రి ఇందిరా మహిళా డెయిరీ గురించే మొదట మాట్లాడారని,వారి నిరంతర పర్యవేక్షణ ఫలితంగా 3 నెలల కాలంలో గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు. ఇంటిలో పాడి పశువుల కారణంగా ఆర్థికంగా నిలదొక్కు కోవడం, మన పిల్లలకు మెరుగైన చదువులు చదివించడం, మెరుగైన జీవనం సాగించడంసాధ్యమవుతుందని అన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గంలోని 5 మండలాల్లోని అన్ని గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటున్నామని, అవసరమైన యంత్రాలు ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ప్రతి పాల సేకరణ కేంద్రం నుండి మండల కేంద్రంలో ఉన్న బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ కు పాలు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ప్రతి మండల కేంద్రంలో బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, అవి పూర్తయిన తర్వాత ప్రతి మండలం నుంచి దాదాపు 5 వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని అన్నారు. 48 గంటల వ్యవధిలో పాడి రైతుల ఖాతాలలో నగదు బదిలీ జరిగేలా కార్యాచరణ తయారు చేస్తున్నామని అన్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇందిరా మహిళా డెయిరీ బ్రాండ్ పేరుతో పాలు విక్రయించేందుకు అవసరమైన ప్లాంట్ నిర్మాణానికి స్థలం ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మండల స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారని, త్వరలోనే రాష్ట్ర స్థాయి అధికారులు వచ్చి మహిళ డెయిరికి అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డీవో, సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.వేణు మనోహర్, ఇందిరా మహిళా డెయిరీ చైర్మన్ అన్నపూర్ణ, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీముఖి అందం ముందు హీరోయిన్లు కూడా దిగదుడుపే

## వైరల్ అవుతున్న శ్రీముఖి ఫొటోలు

బుల్లితెరపై స్టార్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఓవైపు టీవీల్లో వరుసగా రియాల్టీ షోస్ చేస్తూనే.. మరోవైపు సినిమాల్లో కీలకపాత్రలు పోషిస్తుంది. స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది.స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది. టీవీ షోలతో ఫుల్ బిజీగా ఉంటున్న ఈ బ్యూటీ.. సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుంది. మొన్నామధ్య మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. టీవీ షోలతో ఫుల్ బిజీగా ఉంటున్న ఈ బ్యూటీ.. సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుంది మొన్నామధ్య మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. రోజూ నెట్టింట సందడి చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది.ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉంటాయి. రోజూ నెట్టింట సందడి చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది.ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉంటాయి.



# రెండు పడవల మీద నీల్ ప్రయాణం

## సలార్.2 స్టార్ట్..మరోవైపు ఎన్టీఆర్‌తో

నీల్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్నారు. త్వరలోనే ఆయన డార్లింగ్ సినిమా విషయంలో గుడ్ న్యూస్ చెప్పబోతున్నారు. ఈ ఏడాదే షూటింగ్ జరుగుతుందట.. అంటూ నిన్న మొన్నటిదాకా వైరల్ అయిన న్యూస్.. ఇప్పుడు నిజంగానే నిజమైంది. డార్లింగ్ బర్త్ డే రోజు కొబ్బరికాయ కొట్టేశారు నీల్.. సలార్2 ఇప్పుడు యమా స్పీడుగా జరుగుతోంది. ఇద్దరు ప్రాణ స్నేహితుల కథను సలార్ సీజ్ ఫైర్ చూపిస్తే, డార్లింగ్ బర్త్ డే రోజు కొబ్బరికాయ కొట్టేశారు నీల్.. సలార్2 ఇప్పుడు యమా స్పీడుగా జరుగుతోంది. ఇద్దరు ప్రాణ స్నేహితుల కథను సలార్ సీజ్ ఫైర్ చూపిస్తే, వారు బద్ధ శత్రువులుగా మారిన స్టోరీతో సెకండ్ పార్ట్ శౌర్యాంగపర్వం సిద్ధమవుతోంది. డార్లింగ్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరికాయ కొట్టేశారు మేకర్స్. సలార్2 ఆల్రెడీ స్టార్ట్ అయిపోయింది. వారు బద్ధ శత్రువులుగా మారిన స్టోరీతో సెకండ్ పార్ట్ శౌర్యాంగపర్వం సిద్ధమవుతోంది. డార్లింగ్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరికాయ కొట్టేశారు మేకర్స్. సలార్2 ఆల్రెడీ స్టార్ట్ అయిపోయింది. ఇదే స్పీడు కంటిన్యూ అయితే 2025 ఎండింగ్‌కి శౌర్యాంగపర్వం రిలీజ్ ప్లాన్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నది రెబల్ ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తున్న న్యూస్. ఆ మధ్య కాస్త డల్‌గా సాగిన డార్లింగ్ కెరీర్‌లో ఊపు తెచ్చిన సినిమాగా సలార్ మీద స్పెషల్ ప్రేమ ఉంది రెబల్ ఆర్మీలో. ఇదే స్పీడు కంటిన్యూ అయితే 2025 ఎండింగ్‌కి శౌర్యాంగపర్వం రిలీజ్ ప్లాన్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నది రెబల్ ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తున్న న్యూస్. ఆ మధ్య కాస్త డల్‌గా సాగిన డార్లింగ్ కెరీర్‌లో ఊపు తెచ్చిన సినిమాగా సలార్ మీద స్పెషల్ ప్రేమ ఉంది రెబల్ ఆర్మీలో. ఓ వైపు సలార్ సీక్వెల్ షూటింగ్ చేస్తూనే మరోవైపు ఫౌజీ చేస్తున్నారు ప్రభాస్. హను రాఘవపూడి డైరక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద కూడా చాలా హెూప్స్ ఉన్నాయి ఫ్యాన్స్ కి. ఓ వైపు సలార్ సీక్వెల్ షూటింగ్ చేస్తూనే మరోవైపు ఫౌజీ చేస్తున్నారు ప్రభాస్. హను రాఘవపూడి డైరక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద కూడా చాలా హెూప్స్ ఉన్నాయి ఫ్యాన్స్ కి. ఇటు కల్కి సీక్వెల్ న్యూ ఇయర్‌లో స్టార్ట్ అయ్యే సూచనలు బాగానే కనిపిస్తున్నాయి. సో బ్యాక్ టు బ్యాక్ మూడు సినిమాల షూటింగులు చేయాలంటే, డార్లింగ్ ఎన్ని షిఫ్టులు పనిచేయాలి? అని లెక్కలేసుకుంటున్నారు అభిమానులు.

# సిగ్గుపడే సూర్య కంగువా చేశాడు

## సీనియర్ నటుడు, సూర్య తండ్రి శివకుమార్



తన కుమారుడు, హీరో సూర్య సినీ కెరీర్‌లోనే ది బెస్ట్ సినిమాగా 'కంగువా' ఉంటుందని 'కోలీవుడ్ మార్కండేయగా' గుర్తింపు పొందిన సీనియర్ నటుడు, సూర్య తండ్రి శివకుమార్ కితాబిచ్చారు. సిరుత్తై శివ దర్శకత్వంలో సూర్య – దిశా పటానీ జంటగా నటించిన చిత్రం 'కంగువా' తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ సహా పదికిపైగా భాషల్లో తెరకెక్కింది. స్టూడియో గ్రీన్ పతాకంపై బడా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మించారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడు. నవంబరు 14వ తేదీ ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ వేడుకకు చిత్ర బృందంతో పాటు శివకుమార్, కేఎస్ రవికుమార్, ఏఎల్ విజయ్, ఆర్జే బాలాజీ, కార్తీక్ సుబ్బరాజ్, శక్తివేల్, ధనుంజయన్, హీరో కార్తీ, ప్రముఖ హాస్య నటుడు యోగిబాబు, నటులు నట్టికుమార్, బోస్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. 'నలుగురు మధ్య మాట్లాడేందుకు ఎంతో సిగ్గు, బెరుకుతో వణికిపోయే మా కుట్టిపయ్య (చిన్నోడు) ఇపుడు 'కంగువా' చిత్రంలో నటించాడు. కెరీర్ ఆరంభానికి ముందుకు కుటుంబ పోషణ కోసం అనేక పనులు చేశారు. అనేక మంది అనేక మాటలు అన్నారు. వాటినన్నింటినీ దిగమింగి, అంకితభావంతో ఈ స్థాయికి చేరుకున్నాడు. రెండు దశాబ్దాల సూర్య సినీ కెరీర్‌లో 'కంగువా' ది బెస్ట్ మూవీగా ఉంటుంది' అన్నారు. హీరో కార్తీ మాట్లాడుతూ.. 'అభిమానులను సంతృప్తి పరిచేందుకు అన్న సూర్య చాలా శ్రమిస్తారు. ఆయన ఈ స్థాయికి చేరుకోవడం కారణం ఆయన అంకితభావమే అన్నారు. దర్శకుడు సిరుత్తై శివ మాట్లాడుతూ, 'లొకేషన్‌లో నేను ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసం, నిగ్రహం, ధైర్యంతో ఉంటానని ప్రతి ఒక్కరూ చెబుతుంటారు. దీనికి కారణం అగ్రహీరో అజిత్ కుమార్. ఆయనతో పనిచేసిన సమయంలో నన్ను అర్థం చేసుకుని ప్రోత్సహించిన తీరే నన్ను ఇలా నిలబెట్టింది. ఆ తర్వాత నా వద్ద పనిచేసే నలుగురు అసిస్టెంట్ దర్శకులు. ఆ నలుగురే 15 మంది అసిస్టెంట్ డైరెక్టర్లు చేసే పనిని రేయింబవుళ్ళు శ్రమించి చేస్తారు. ఈ చిత్రం ఇంత గ్రాండ్‌గా వచ్చిందంటే దానికి కారణం ఆ నలుగురు అసిస్టెంట్ డైరెక్టర్లే. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడానికి ప్రధాన కారణం నా స్నేహితుడు ఆదినారాయణ. రెండోది చిత్ర నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా. భారీ బడ్జెట్, పీరియాడిక్ చిత్రమైనా ఏమాత్రం వెనుకంజ వేయలేదు. జ్ఞానవేల్ రాజా నిర్మాతగా సిరుత్తై సినిమా తెరకెక్కించాను. అప్పటి నుంచి నా పేరు సిరుత్తై శివగా మారిపోయింది. 'కంగువా' తర్వాత మరో కొన్నేళ్ళ వరకు నా పేరు ఇండస్ట్రీలో నిలబడిపోతుందన్నారు. హీరో సూర్య మాట్లాడుతూ, 'ఈ చిత్రంలో విలన్‌గా బాబీ డియోల్ నటించడం మరిచిపోలేనిది. గొప్ప నటుడైనప్పటికీ ప్రతి ఒక్కరినీ కలుపుకుపోయారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్ళింది. ఇందులో నటించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అన్నారు. ఈ సందర్భంగా దేవీశ్రీ ప్రసాద్ ఆలపించిన పాట అభిమానులతో పాటు అహుతులను ఆలరించింది.




# డిసెంబరు 20న విడుదల కానున్న 'శారీ'

## భారీగా ప్లాన్ చేసిన దర్శకుడు రాంగోపాల్ వర్మ

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ డెన్ నుంచి వస్తున్న 'శారీ' చిత్రం డిసెంబరు 20న థియేటర్‌లో విడుదలకానుంది. ఈ మేరకు మేకర్స్ అధికారికంగా రిలీజ్ డేట్ వెల్లడించారు. ఇందులో యువనటి ఆరాధ్య దేవి హీరోయిన్‌గా నటించగా, సత్య యాదు హీరో. పలు వాస్తవిక సంఘటనల ఆధారంగా ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీగా రూపొందించారు. తమిళం, తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో రూపొందిన ఈ చిత్రానికి గిరి కృష్ణ కమల్ దర్శకుడు. ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమైంది. అతి ప్రేమ భయంకరంగా ఉంటుందనేది ఈ సినిమా మూల కథ. సోషల్ మీడియాలో జరిగే కొన్ని ఊహించని విషయాల వల్ల సమాజంతో పాటు వ్యక్తిగత జీవితంలో జరిగే మార్పులు ఇందులో ప్రధానంగా ప్రస్తావించారు. ఇందులో భయపెట్టే ప్రేమికుడి పాత్రలో సత్య యాదు నటించారు. %కాగా.. ఈ చిత్రంలో నటించిన ఆరాధ్య దేవి కేరళకు చెందిన వర్ధమాన నటి. గతంలో శ్రీలక్ష్మి అనే పేరుతో పరిశ్రమకు పరిచయమైంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎవరో తనకు ఫార్వార్డ్ చేసిన ఆరాధ్య రీల్స్ చూసి ఈమెను కనిపెట్టి కొత్త పేరు పెట్టి మరీ ఈ 'శారీ' చిత్రంలో హీరోయిన్‌గా రాంగోపాల్ వర్మ ఎంపిక చేయడం గమనార్హం. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం పోస్టర్లు ప్రేక్షకులను అమితంగా ఆకర్షించిన విషయం తెల్సిందే.

# ఎస్ఎస్ఎంబీ పై ఫస్ట్ అప్‌డేట్

## ఎడారిలో తిరుగుతున్న ఫొటో షేర్ చేసిన రాజమౌళి



దర్శకధీరుడు రాజమౌళి తన తాజా చిత్రం గురించి అప్డేట్ ఇచ్చారు. మహేశ్‌బాబు హీరోగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ సినిమా పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చిత్రబృందం దృష్టి అంతా ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులపైనే ఉంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోందని టాక్. అయితే ఈ చిత్రం గురించి ఇప్పటిదాకా ఏ విషయం అఫీషియల్‌గా బయటకు రాలేదు. తాజాగా దర్శకుడు రాజమౌళి ఓ అప్‌డేట్ ఇచ్చారు. సోషల్ మీడియా వేదికగా ఎడారి ప్రాంతంలో తిరుగుతున్న ఫొటో షేర్ చేసి 'కనుగొనడం కోసం తిరుగుతున్నా' అని క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన మహేశ్ సినిమా కోసం లొకేషన్స్ సెర్చ్ చేస్తున్నట్లు అర్థమవుతోంది. త్వరలోనే అప్‌డేట్ షేర్ చేయాలని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఈ చిత్రంలో జంతువులు ఎక్కువగా కనిపిస్తాయి అని ఇటీవల జక్కన్న హింట్ ఇచ్చారు. తాజాగా ఆయన పోస్ట్ చేసిన ఫొటోలో జంతువుల గుంపు కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. కనీసం ఇలాగైనా అప్‌డేట్ ఇచ్చారంటూ అభిమానులు ఆనందిస్తున్నారు. ఎస్ఎస్ఎంబీ 29 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రంలో మహేశ్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారు. ఆ పాత్ర ఇప్పటికే సన్నద్ధమయ్యారు. ఈ ప్రాజెక్ట్ కోసం రాజమౌళి ఏఐ టెక్నాలజీని వినియోగించనున్నట్లు వార్త?ని వినిపించాయి. దీనికోసం ఆయన ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నట్లు తెగ వైరలైంది. సినిమాలోని కొన్ని పాత్రలు, జంతువుల కోసం ఆయన ఏఐ టెక్నాలజీని ఉపయోగించనున్నారని తెలుస్తోంది.